WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, అక్టోబర్ 17, 2024 | సంపుటి - 21 | సంచిక 29 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

- కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాల్సిందే
- సొంత రాష్ట్రాల్లోనే రిపోర్ట్ చేయాలి
- ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీ

వివరాలు 2లో..

# రైతులకు అనుకూలంగా ప్రభుత్వం



- అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి
- దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

**నల్లగొండ,అక్టోబర్16(నినాదం):** రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు.

2లో..

## ఘోర రోడ్డు ప్రమాదం





- అదుపుతప్పి గుంతలో పడ్డ కారు
- ఏడుగురు మృత్యువాత
- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 16(నినాదం):** జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం రత్నాపూర్ వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృతి చెందారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఇద్దరు బాలికలు ఉన్నారు.ఉసిరికపల్లి వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పి రహదారిపైన ఉన్న గుంతలో పడి గాల్లోకి ఎగిరిపడిరది. దీంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును కారు ఢీకొట్టి.. కాల్వలోకి పడిరది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యారు. ఉసిరికపల్లి నుంచి వెల్దుర్తి వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతులను పాముబండ తండా, రత్నాపూర్, తాళ్లపల్లి వాసులుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఏపీలోని గుర్లలో అస్వస్థతతో నలుగురు మృతి

**విజయనగరం, నినాదం:** విజయనగరం జిల్లా, గుర్ల మండల కేంద్రంలో అతిసార విజృంభిస్తున్నది. గడిచిన 24 గంటల్లో 200 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు, ఇప్పటికే నలుగురు మృతి చెందారు. మరో 8 మంది పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా విశాఖ పట్నం కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం 85 మంది వరకు విజయనగరం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గొర్ల ప్రభుత్వ హైస్కూల్‌లో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. అక్కడే 100 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. చంపావతి నది నీరు కలుషితం కావడమే కారణమని అధికారులు అభిప్రాయపడుతున్నారు.



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

**అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు**

**మేయర్ సహా 15 మంది మృతి**

**లెబనాన్, నినాదం:** లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీప్ాలోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడిరచాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.

02

## ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

**పెట్రోల్ ట్యాంకర్ పేలి 100 మంది మృతి**



**జిగావా, నినాదం:** ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడిరది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది.

## పచ్చదనం కాదు.. ప్రాణ సంకటమే..

- హరితహారంలో విరివిగా నాటిన కానోకార్పస్
- విషపు మొక్కలతో శ్వాసకోశ వ్యాధులకు అవకాశం
- నిషేధం ఉన్నా అధికారులు... పాలకుల నిర్లక్ష్యం
- కంటికి ఇంపుగా ఉన్నా.. ఒంటికి తప్పని ముప్పు
- విషపు మొక్కలు తొలగించాలని మొదలైన నిరసనలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనంలో ఏపుగా పెరిగిన కానోకార్పస్ చెట్లు

4లో..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ హరితహారంలో పచ్చదనం పేరుతో నాటిన మొక్కలు ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చి పెడుతున్నాయి. మొక్క దశలో కంటికి ఇంపుగా కన్పించి పెరిగి వృక్షంగా మారి ప్రాణ సంకటంగా మారుతున్నాయి. ఇవేంటని ఆలోచిస్తున్నారా... అదేనండీ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హాయాంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె నుంచి పట్టణం వరకు నాటిన కానోకార్పస్ మొక్కలు... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది కానో కార్పస్ మొక్కలను ఒక ఉద్యమంలా నాటిన సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది కాలంలో ఈ మొక్కల పెంపకంపై విస్తృత ప్రచారం జోరందుకుంది. ఈ కానోకార్పస్ మొక్కలు నిషేధిత మొక్కలని తేలడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల పర్వం మొదలైంది.

## విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

- కనీస మర్యాద పాటించడంలో విఫలం
- అధికారం లేకపోతే బయటకు రాని వైనం




**హైదరాబాద్,అక్టోబర్16(నినాదం):** కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు.

4లో..

## కుల గణన కాదు.. ప్రజలను ఏకం చేయాలి

**దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి - ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం**



**న్యూఢిల్లీ, నినాదం:** కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి.

2

## నిరుద్యోగ యువతకు శిక్షణకు అవకాశం

**టెక్నాలజీ రంగంలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం**

**స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు**

**మోబైల్ కాంగ్రెస్‌కు హాజరైన మంత్రి శ్రీధర్ బాబు**

**న్యూఢిల్లీ,అక్టోబర్16(నినాదం):** స్టెరిలైట్ కంపెనీతో టీ ఫైబర్ ఎంవోయు కుదుర్చుకుందని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. దీని వల్ల వందలాది మంది యువత శిక్షణ పొందబోతున్నారని తెలిపారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు.. టెలికాం రంగంలో ఉపాధి లభిస్తుందని చెప్పారు. న్యూఢల్లీలోని భారత్ మండపంలో ఆసియాలోనే బిగ్గెస్ట్ టెక్ ఇవెంట్ ఇండియా మొబైల్ కాంగ్రెస్ `2024 సదస్సును మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.




2లో..

## కొలువుదీరిన కొత్త టీచర్లు

- పూర్తయిన పాఠశాలల కేటాయింపు
- విధుల్లో చేరిన టీచర్లు
- ఖాళీల భర్తీతో విద్యార్థుల్లో ఆనందం

**జయశంకర్‌భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త టీచర్లు కొలువుదీరారు. దీంతో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ అయ్యాయి. ఇటీవల 2024 డీఎస్సీలో 10,006 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ నెల 9న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందచేశారు. పాఠశాలల కేటాయింపు ప్రక్రియ పూర్తి కావడంతో ఆయా పాఠశాలల్లో నూతనంగా నియామకమైన టీచర్లు బుధవారం కొలువు దీరారు.

▸▸వివరాలు 3లో..

## కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

**రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర పెంపు**

**కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు**

**న్యూఢిల్లీ, నినాదం:** మోడీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక ప్రకటనలు చేశారు. ఒకవైపు కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు కానుకగా ఇస్తూనే మరోవైపు రైతులకు కూడా ప్రభుత్వం భారీ దీపావళి కానుకగా ఇచ్చింది. వాస్తవానికి రబీ సీజన్‌లో పంటల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ని కేంద్రం పెంచింది. ఇందులో గోధుమ పంటకు క్వింటాల్‌కు రూ.150, ఆవాల పంటపై క్వింటాల్‌కు రూ.300 చొప్పున పెంచారు.


2

## మందుబాబులకు కొత్త లిక్కర్ విధానం

**పలు బ్రాండ్ల మందు అందుబాటులోకి ..**

**హర్షం వ్యక్తం చేస్తున్న మందుప్రియులు**

**అమరావతి :** ఏపీలో మందుబాబులు ఎన్నాళ్లనుంచో కొనసాగుతున్న ఎదురుచూపులకు తెరపడిరది. నూతన మద్యం పాలసీ అమలులోకి రావటంతో కొన్ని ఉద్రిక్త పరిస్థితుల తర్వాత కొత్తగా ప్రైవేటు వ్యక్తులు వేలంలో దక్కించుకున్న లిక్కర్ షారులు మందుబాబులకు నేటి నుంచి అందుబాటులోకి వచ్చాయి.



## ఉద్యోగాల కల్పనపై ఏపీ ప్రభుత్వం ఫోకస్

- కొత్త ఎంఎస్ఎంఈ పాలసీకి ప్రభుత్వం ఆమోదం
- చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు సుముఖం
- క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీలకు ఆమోదం
- ఏపీ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం

5లో..



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250 మందికి పైగా హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడిరచింది.

## ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

**జిగావా, నినాదం:**
ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడిరది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది. రోడ్డుపై పడిన ఇంధనాన్ని సేకరించే పనిలో ఉండగా హఠాత్తుగా మంటలు అంటుకుని ట్యాంకర్ పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడిరచారు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడిరది. ప్రజలు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడిరచారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో భారీగా ప్రాణనష్టం జరిగిందని అధికారులు చెప్పారు.

## హైకోర్టులోనూ ఐఏఎస్‌లకు చుక్కెదురు

హైదరాబాద్ :
అనుకున్నదే అయ్యింది. తెలంగాణలోనే పనిచేస్తామంటూ పట్టుబట్టిన ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు హైకోర్టు ఊహించని సూచనలు అందజేసింది. వెంటనే కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో పనిచేస్తున్న ఏపీ క్యాడర్ ఐఏఎస్?లు క్యాట్ ఆదేశాలపై హైకోర్టులో లంచ్?మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రోనాల్డ్ రోస్, వాణీప్రసాద్??ల లంచ్?మోషన్ పిటిషన్‌ను అనుమతించిన కోర్టు మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణ ప్రారంభించింది. దాదాపు 2 గంటల విచారణ తర్వాత తీర్పును రిజర్వ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అంతేకాకుండా సదరు అధికారులు తమకు కేంద్రం (డిఓపీటీ) డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఆదేశాల ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే రిపోర్ట్ చేయాలని సూచనలు ఇచ్చింది. మీ అభ్యర్థనపై కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ అనుకూలమైన తీర్పు ఇవ్వకపోతే కోర్టుకు రావటం సరికాదని తెలిపింది. ఒకవేళ మీ పిటీషన్ డిస్మిస్ చేస్తే మళ్లీ కోర్టుకే వస్తారని, పని చేసేందుకు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడకు వెళ్లి పని చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీటిపై విచారణ తర్వాత చేస్తామని తెగేసి చెప్పేసింది. ఫలితంగా తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో అఖిల భారత సర్వీస్ అధికారుల కేటాయింపులపై డీఓపీటీ ఆదేశాలకు అనుగుణంగా అలాటెడ్ రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సిన తప్పని పరిస్థితి నెలకొంది.రొనాల్డ్‌రోస్, శివశంకర్, హరికిరణ్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ డీఓపీటీ ఉత్తర్వులపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.తాము ఉన్న క్యాడర్ లోనే పనిచేస్తామని, బదిలీలు లేకుండా కొనసాగించాలని కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్, డీఓపీటీ ఉత్తర్వులను నిలిపేసేందుకు నిరాకరించింది. దీంతో బుధవారం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసి అత్యవసరంగా విచారించాలని కోరారు. ఫలితంగా తీర్పును రిజర్వు చేస్తూ న్యాయస్థానం ప్రత్యేక సూచనలు ఇచ్చింది. మరోవైపు కేటాయించిన రాష్ట్రాల్లో చేరేందుకు డీఓపీటీ గడువు నేటితో తీరనుంది.జస్టిస్ అభినంద్ కుమర్ శావిలి బెంచ్ పిటీషన్లను విచారించింది. కేంద్రం తరపున న్యాయవాది వాదిస్తూ ఏ అధికారి ఎక్కడ పని చేయాలో చెప్పే అధికారం కోర్టుకు లేదన్నారు. సివిల్ సర్వీస్ అధికారులు పూర్తిగా కేంద్రం అధీనంలో పని చేస్తారని, ఈ మేరకు కేంద్రంలోని సీనియర్ అధికారులే వీరి పోస్టింగ్లలపై నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విచారణ సమయంలో హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అధికారులు ప్రజా సేవ కోసమే ఉన్నారని, ఎక్కడ పోస్టింగ్ ఇస్తే అక్కడే పనిచేయాలని సూచించింది.

## కేంద్ర ఉద్యోగులకు 3 శాతం డీఏ పెంపు

రైతులకు దీపావళి కానుకగా రావి పంటల ఎంఎస్‌పిని కూడా పెంచాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. నివేదిక ప్రకారం.. మార్కెటింగ్ సీజన్ 2025-26 కోసం ప్రభుత్వం రబీ పంటలకు కొత్త కనీస మద్దతు ధర (%మీూ%)ని నిర్ణయించింది. ఇందులోభాగంగా గోధుమల ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.150 పెంచి రూ.2,425కి చేరుకుంది. ఇది ఇప్పటివరకు క్వింటాల్‌కు రూ.2,275గా ఉంది. ఆవాలపై ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ.300 పెంచి క్వింటాల్‌కు రూ.5,650 నుంచి రూ.5,950కి పెరిగింది. అదేవిధంగా, కందుల ఎంఎస్‌పిని క్వింటాల్‌కు రూ.210 పెంచాలని నిర్ణయించారు. దాని కొత్త ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.5,650గా మారింది. ఇది గతంలో క్వింటాల్‌కు రూ.5440గా ఉంది. ఇది కాకుండా కందులుపై ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ.275 పెంచి క్వింటాల్‌కు రూ.6,425 నుంచి రూ.6,700కి పెంచారు. కుసుమ ధర రూ.5,800 నుంచి రూ.140 పెరిగి రూ.5,940కి చేరింది.రైతులకు వారి పంటలకు ప్రభుత్వం హామీ ఇచ్చే కనీస మద్దతు ధర ఎమ్‌ఎస్పీ అంటారు. ప్రభుత్వం రైతుల నుంచి పంటలను కొనుగోలు చేసే ధర ఇది. పంటల ధరల్లో హెచ్చుతగ్గుల వల్ల నష్టాల నుంచి రైతులను రక్షించడమే దీని లక్ష్యం. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ .. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కట్టుబడి ఉందన్నారు. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఉన్న రైతుల గురించి కూడా ప్రస్తావించారు. రైతుల సంక్షేమానికి పూర్తి కట్టుబడి ఉన్నామని, రైతులకు మేలు చేసే అనేక నిర్ణయాలు తీసుకున్నామన్నారు.

## గుండెపోటుతో చిన్నారి మృతి

**కన్నీరుమున్నీరైన తల్లిదండ్రులు**

కరీంనగర్ : కరీంనగర్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. కళ్లెదుటే ఐదేళ్ల చిన్నారి గుండెపోటుకు గురై విగతజీవిలా పడిపోయింది. ఈ దృశ్యం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర య్యారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన రాజు, జమున దంపతులకు ఉక్కులు(5) అనే కుమార్తె ఉంది. ఏకైక సంతానం కావడంతో బాలికను అల్లారు ముద్దుగా పెంచుకుంటున్నారు. అయితే ఎప్పటిలాగానే మంగళవారం ఉదయం నిద్రలేచిన బాలిక కాసేపు ఆడుకుంది. కాసేపటి తర్వాత తనకు కళ్లు తిరుతున్నాయనే విషయాన్ని తల్లికి తెలియజేసింది. అయితే బాలికను తల్లి జమున స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడి వైద్యులు పరీక్షించి వెంటనే హన్మకొండ ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిందిగా సూచించారు. దీంతో హుటాహుటిన తల్లిదండ్రులు చిన్నారిని తీసుకుని హన్మకొండ ఆస్పత్రికి చేరుకున్నారు. అయితే వైద్యులు పరీక్షిస్తుండగానే ఉక్కులు మృతి చెందింది. బాలిక గుండెపోటుతో మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఉక్కులుకు పుట్టినప్పటి నుంచే గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని, ఆ విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించలేకపోయాని డాక్టర్లు తెలిపారు.

# రైతులకు అనుకూలంగా ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే




జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు.

12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.




# నిరద్యోగుల శిక్షణకు అవకాశం

**మొదటిపేజీ తరువాయి**

ఈ సదస్సుకు 10 మంది ప్రతినిధుల బృందంతో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. అలాగే ఈ సదస్సుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్యాపిటల్ పార్ట్‌నర్‌గా తెలంగాణ రాష్ట్రం వ్యవహరిస్తుంది. ఈ సదస్సుకు హాజరైన ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు బుధవారం మాట్లాడుతూ... టెక్నాలజీ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. ఆ క్రమంలో అనేక టెలికాం సంస్థల ప్రతినిధులతో తాము సమావేశమై చర్చించామన్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా.. ప్రత్యేకంగా టెలికామ్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీని రాష్ట్రాలు నిర్ణయం చేయవచ్చంటూ తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ టెలికాం మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ తెలియ జేయడం జరిగిందని చెప్పారు.మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా తీసుకొని.. విధానపర నిర్ణయం తీసుకొని పాలసీని ఇనిషియేట్ చేస్తామన్నారు. దీనివల్ల అనేక టెలికాం మ్యానుఫ్యాక్చరర్స్ తెలంగాణకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలో దీనిని తీసుకొచ్చే కార్యక్రమం తీసుకుంటామన్నారు. ఐటీ శాఖల మంత్రి జ్యోతిరాధిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఐటీ మినిస్టర్ల కాన్ఫరెన్స్‌లో తాము పాల్గొన్నట్లు తెలిపారు. నెట్‌వర్క్‌కు సంబంధించి గ్రామంలోని ప్రతి ఇంటికి నెట్‌వర్క్ సదుపాయం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని ఈ సందర్భంగా వారికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. 2014 అనంతరం భారత నెట్ అని ఫేస్ టు ఫేస్ వన్ అని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. రూ. 3 వేల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయింపు చేసుకొని అండర్ గ్రౌండ్‌లో  ఫైబర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.  గ్రౌండ్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయడం తెలంగాణ రాష్ట్రం ప్రత్యేకత అని ఐటీ మంత్రి డి.శ్రీధర్ బాబు వివరించారు. ఈ నెట్‌వర్క్ పూర్తి స్థాయిలో పూర్తి కావాలంటే నిధులు అవసరమన్నారు. ఆ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని చెప్పారు. దాదాపు రూ. 1600 కోట్లకు పైగా నిధులు అవసరమని.. వాటిని తెలంగాణాకు కేటాయించాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. తంలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని తీసుకువెళ్లారని గుర్తు చేశారు. అటవీ ప్రాంతాలకు సంబంధించి నెట్‌వర్క్ కోసం అటవీ శాఖా అనుమతులు రావాల్సి ఉందన్నారు. ఈ అనుమతుల అంశాన్ని కేంద్రం పరిష్కారం చేయాలని తాము కేంద్రాన్ని కోరామన్నారు. దీనిపై కేంద్రం సైతం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ సదస్సుకు 190 దేశాల ప్రతినిధులు, 3 వేల మంది పారిశ్రామికవేత్తలు, 400 మందికి పైగా ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. అలాగే తమ ఉత్పత్తులను ప్రదర్శించేందుకు దాదాపు 900 స్టార్టప్ కంపెనీలు 120 దేశాల నుంచి తరలి వచ్చాయి. ఈ



సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామిగా వ్యవహరిస్తుంది.

## రికార్డు స్థాయిలో ప్రభుత్వం అప్పులు

**రేవంత్ తెచ్చిన అప్పు 10 నెలల్లో రూ.80,500 కోట్లు**

**ఇంత అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారు?**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్న**



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి గద్దె నెక్కిన రోజు నుంచి పది నెలల్లో రూ.80,500 కోట్ల అప్పు తెచ్చారని, రికార్డు స్థాయిలో అప్పులు తెచ్చి దేనికి ఖర్చు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ప్రశ్నించారు. అప్పు చేయడమే తప్పు అన్నోళ్లను ఇప్పుడు దేనితో కొట్టాలని ప్రశ్నించారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కట్టలేదని.. ఎన్నికల హామీలు నెరవేర్చలేదని.. అలాంటప్పుడు అప్పు తెచ్చిన రూ.80 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని ప్రశ్నించారు. బడా కాంట్రాక్టర్ల బిల్లులకు ఆ మొత్తం ధారాదత్తం చేశారా? కమీషన్లకు కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో ప్రాజెక్టులు నిర్మించామని, ప్రతి పైసా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేశామన్నారు. తెచ్చిన అప్పులతో దశాబ్దాల కష్టాలు తీర్చామన్నారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా ఇవ్వకుండా.. ఒక్క ప్రాజెక్టు కట్టకుండా.. నెలల పాటు జీతాలు ఇవ్వకుండా ఇన్ని వేల కోట్లు ఏం చేశారని నిలదీశారు. రాష్ట్రంలో సంపద సృష్టించే ప్రయత్నం చేయకుండా సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అప్పులు రాష్ట్ర భవిష్యత్ కే పెను ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

### పంజాబ్, హర్యాణా ప్రభుత్వాలపై సుప్రీం సీరియస్!

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢల్లీలో రోజు రోజుకీ వాయు కాలుష్యం పెరిగిపోతోంది. ముఖ్యంగా చలికాలంలో ఎయిర్ క్వాలిటీ లెవెల్స్ దారుణ స్థితికి పడిపోతున్నాయి. ఈ సమస్యపై సుప్రీం కోర్టు బుధవారం సీరియస్ అయింది. రాజధానిలో గాలి కాలుష్యానికి ముఖ్యకారణం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాల ప్రభుత్వమే నిర్లక్ష్యమని మండిపడిరది. ఇంత తీవ్ర సమస్య ఉంటే ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా?.. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతారా? అని దేశ అత్యున్నత ఢల్లీ పొరుగు రాష్ట్రాల తీరును ఎండగట్టింది. పంజాబ్ లోని రైతులు పంట ఎండు గడ్డి (మొద్దు)ని కాల్చడం వల్ల తీవ్ర వాయు కాలుష్యం ఏర్పడుతోందని గత కొన్ని సంవత్సరాలుగా పర్యావరణ నిపుణులు చెబుతున్నా.. ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవలేదో? అర్థం కావడం లేదని సుప్రీం కోర్టు త్రిసభ్యధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.ముగ్గురు న్యాయమూర్తులు.. జస్టిస్ ఎహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎ జి మసీవ్ా, జస్టిస్ అభయ్ ఎస్. ఓకా లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలోని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ (సిఏక్యూఎం) అధికారులని ఢల్లీ వాయు కాలుష్యానికి బాధ్యులుగా చేసింది. ''హర్యాణా, పంజాబ్ రాష్ట్రాలలో పంట ఎండు గడ్డి కాల్చడంపై నిషేధం ఉన్నా రైతులు నియమాలను పాటించకపోతే వారిని ఎందుకు శిక్షించలేదు? హర్యాణాలో అయితే 2021 నుంచి ఇప్పటి వరకు కేవలం 200 మందిపై నామమాత్రంగా చర్యలు తీసుకున్నారు. అది కూడా ఏదో చిన్న ఫైన్ విధించి చేతులు దులుపుకున్నారు. అసలు అధికారులు పనిచేస్తున్నారా?. హర్యాణా, పంజాబ్ ప్రభుత్వాలు కోర్టు ఆదేశాలు పాటించవా?.. పాటించకపోతే తాము ఏమీ చేయలేమని చెప్పాలి? ఆ తరువాత మేము చర్యలు తీసుకుంటాం.  అని సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం వాయు కాలుష్యంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# దేశవ్యాప్తంగా 9 మంది వీఐపీలకు ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ తొలగింపు

## కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ :

హైరిస్క్ జాబితాలో ఉన్న 9 మంది వీఐపీలకు నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్(ఎన్ఎస్‌జీ) కమాండోలను విత్ డ్రా చేసుకుని వారి స్థానంలో సీఆర్‌పీఎఫ్ కమాండోలకు బాధ్యతలు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు అధికారిక వర్గాలు బుధవారం తెలిపాయి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందితో కూడిన తాజా బెటాలియన్‌ను కూడా మంజూరు చేసింది. ఇటీవల పార్లమెంట్ సెక్యూరిటీ విధుల నుంచి ఉపసంహరించుకోబడిన సీఆర్‌పీఎఫ్-వీఐపీ సెక్యూరిటీ వింగ్‌ని ప్రముఖుల భద్రత కోసం వినియోగించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఎన్ఎస్‌జీ 'బ్లాక్ క్యాట్' కమాండోల భద్రతలో 9 మంది వీఐపీలు ఉన్నారు. వీరందరికి కూడా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్)తో భద్రత కల్పిస్తారు. ఈ తరహా ''జెడ్ ప్లస్'' కేటగిరీలో ఉన్నవారిలో ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, యూపీ మాజీ సీఎం మరియు బీఎస్పీ అధినేత్రి మాయవతి, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సీరియర్ బీజేపీ నేత ఎల్‌కే అద్వానీ, కేంద్ర షిప్పింగ్ మంత్రి సర్బానంద సోనోవాల్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం రమణ్ సింగ్ ఉన్నారు. జమ్మ కాశ్మీర్ మాజీ సీఎం గులాం నబీ ఆజాద్, ఎన్సీ నేత ఫరూఖ్ అబ్దుల్లా వంటి ప్రముఖులు కూడా ఈ సెక్యూరిటీ కవర్‌లో ఉన్నారు. ఆరు వీఐపీ సెక్యూరిటీ బెటాలియన్లు కలిగిన సీఆర్‌పీఎఫ్, దీని కోసం ఏడో బెటాలియన్‌ని స్వీకరించాలని కోరింది. తాజా బెటాలియన్ కొన్ని నెలల క్రితం పార్లమెంట్ రక్షణగా ఉండేది. గతేడాది పార్లమెంట్‌లో సెక్యూరిటీ ఉల్లంఘటన తర్వాత, సీఆర్‌పీఎఫ్‌ని తీసేసి పార్లమెంట్ రక్షణని సీఐఎస్ఎఫ్‌కి అప్పగించారు. కొత్త టాస్క్‌ని చేపట్టడం కోసం ముఖ్యమంత్రి భద్రతను ఎన్ఎస్‌జీ నుంచి సీఆర్‌పీఎఫ్‌కి మార్చడానికి ఆంధ్రప్రదేశ్ పోలీస్ టీం ఇటీవల ఢల్లీ వెళ్లినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సమాచారం ప్రకారం.. ఈ తొమ్మిది మందిలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ సీఆర్‌పీఎఫ్ చేపడుతున్న అధునాతన భద్రతా అనుసంధాన(ఏఎస్ఎల్) ప్రోటోకాల్‌ని కలిగి ఉంటారని తెలుస్తోంది. ఏఎస్ఎల్ ప్రోటోకాల్ ప్రకారం.. వీఐపీలు సందర్శించాల్సిన ప్రదేశం మొత్తం భద్రతా అధికారుల నిఘాలోకి వెళ్లిపోతుంది. ఇలాంటి ప్రోటోకాల్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, గాంధీ కుటుంబంలోని ముగ్గురితో సహా ఐదుగురికి ఈ ప్రోటోకాల్ ఉంది. యాంటీ టెర్రర్ ఆపరేషన్స్ నిర్వహించే ఎన్ఎస్‌జీ కమాండోలను ఇకపై పూర్తిగా టెర్రర్ ఆపరేషన్లపై దృష్టిసారించేలా చేయడం కేంద్ర ప్లాన్‌గా తెలుస్తోంది. వీరిని వీఐపీ భద్రత విధుల నుంచి తప్పించే ప్రణాళిక 2012లోనే తయారైంది. కేంద్రం ఎన్ఎస్‌జీని పునర్నిర్మాణం చేయాలని భావిస్తోంది. ఎన్ఎస్‌జి తీవ్రవాద వ్యతిరేక మరియు హైజాక్‌కి వ్యతిరేక ఆపరేషన్స్ చేయడానికి వీలు కలుగుతుంది. వీఐపీ భద్రతా నుంచి ఎన్ఎస్‌జీని విత్ డ్రా చేసిన తర్వాత 450 మంది భద్రతా బాధ్యతల నుంచి రిలీవ్ అవుతారు.

## గుదిబండగా ఎన్నికల హామీలు !


సంపాదకీయం

ఎన్నికల్లో వాగ్దానాలు చేయడం ఎంత సులువో..వాటిని అమలు చేయడం అంత కష్టం అని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది. రైతురుణమాఫీపై ఎంతగా విమర్శలు వస్తున్నాయో చెప్పలేం. దానిని సమర్థంగా తిప్పి కొట్టలేక పోతున్నారు. ఇకపోతే దుబారా ఖర్చులు తగ్గించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి. పేదల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. హైడ్రాను కేవలం ఉన్నతవర్గాల ఆక్రమణలకే పరిమితం చేయాలి. పేదలకు ప్రత్యామ్నాయం చూపి ముందుకు సాగాలి. అలాగే తొలుత అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాలి. రుణాల జోలికి వెళ్లకుండా, ప్రజలపై భారం మోపకుండా, గుదిబండ గా ఉన్న పథకాలను ముందు పక్కన పెట్టే ప్రయత్నం చేయాలి. విద్యా, వైద్య రంగాల్లో చర్యలను ఆహ్వానించాల్సిందే. అయితే నేటికీ వైద్యరంగం వెక్కిరిస్తోంది. ప్రైవేట్ వైద్యానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అందువల్ల క్షేత్రస్థాయిలో దీనిని ప్రథమంగా సంస్కరించాలి. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య రంగం బలోపేతం అవుతుంది. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లేలా చేయాలి.అప్పుడే ప్రభుత్వంపై భారం తగ్గగలదు. కానీ అలా చేసే దమ్ము కనిపించడం లేదు. అందులోనూ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు, వర్గాలు ఎప్పుడూ మేల్కొని ఉంటాయి. నాయకుడిని సులువుగా పనిచేయ కుండా చేస్తారు. అలా కాకుండా నాయకత్వ లక్షణాలతో కాంగ్రెస్‌లో పులిలా నిలబడ్డది ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్కరే. ఎంతో బలమైన నేతగా ఉన్న చెన్నారెడ్డిని సైతం అప్పట్లో ముప్పుతిప్పలు పెట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డికి కూడా అలాంటి ముప్పే పొంచి ఉంది. ఆయన చుట్టూ ముళ్ల కంచెలే ఉన్నాయి. ఓ వైపు కేబినేట్‌లో ప్రతి ఒక్కరూ తమకుతాము సిఎంగా ఊహించుకుంటూ పోతున్నారు. అందుకే బలమైన నిర్ణయాలతోనే ప్రజల్లో నేతగా నిలబడే ప్రయత్నం చేయాలి. ధరణి,రేషన్ కార్డులు, ఇళ్లు వంటివన్నీ త్వరగా పూర్తి చేసే ప్రయత్నం చేయాలి.వాటిని అమలు చేసేందుకే సత్తా కావాలి. అందునా తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దారుణం గా ఉంది. గత ప్రభుత్వం 14లక్షల కోట్లు అప్పుల్లో ఉంచిందని ప్రభుత్వమే ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల హామీలను అమలు చేయడం అంత సులభం కాదు. ఎందుకంటే ఖజానా నిండుకుని ఉంటే ఇది పెద్ద సమస్య అయ్యేది కాదు. కొన్ని గ్యారెంటీ లను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్నది ముసళ్ల పండగే అని చెప్పుకోవాలి. ముళ్లకంచెల ను దాటాలి. ప్రధానంగా రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుబంధు పంపిణీని పూర్తి చేయాల్సిన కార్యక్రమాల్లో విమర్శలు రాకుండా చూడాలి.. ఈ హామీలను ప్రభుత్వంలోకి రాగానే నెరవేరుస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలని అప్పులు చేసిన నేతలు విమర్శిస్తున్నారు. పదేళ్ల దరిద్రపు వారసత్వాన్ని అందించిన బిఆర్ఎస్ ఇప్పుడు తమ హయాంలో ఉన్న సమస్యలపైనే నిలదీయడం సిగ్గుచేటు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు, ఆస్పత్రులల్లో సమస్యలు ఈనాటివి కాదు. ఇవన్నీ మరని బిఆర్ఎస్ నేతలు అప్పుడే డిమాండ్లు మొదలు పెట్టారు. ప్రధానంగా రైతుబంధుతో పాటు ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ఎప్పట్నుంచి ఇస్తారో అసలుసిసలు రైతులకు స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధును ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పారు. చిన్న,సన్నకారు రైతుల వివరాలను సేకరించి వారికే పట్టం కట్టాలి. అలాగే ఇలాంటి ఉదార పథకాలకు పాతర వేయాలి. రూపాయి కిలో బియ్యం పక్కన పెట్టాలి. హైడ్రా కారణంగా వస్తున్న విమర్శలను సమర్థంగా ఎదుర్కోవాలి. ఇదంతా ఒక ఎత్తయితే..

కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక స్థితిని చక్కదిద్దుకుంటూనే.. పార్టీని సమన్వయం చేసుకుంటూ సాగాల్సిన అవసరం సిఎం రేవంత్ ముందుంది. ఎన్నికలకు ముందునుంచే అనేక సందర్భాల్లో ప్రభుత్వం వస్తే ఎలా చేస్తామో..ఎలా ముందుకు వెళతామో అన్న స్పష్టమైన విధానాలను రేవంత్ రెడ్డి ప్రకటించారు. బహుశా ఆయన మదిలో ఇవన్నీ అమలు చేయడమెలా అన్న ప్రణాళిక ఉండివుంటుంది. ప్రభుత్వపరంగా ఇవన్నీ చేయడం ఒక ఎత్తయితే పార్టీలో అందరినీ కూడగట్టుకుని పోవాల్సి ఉంటుంది. పదవుల మీద ఆశతో చాలామంది ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొద్దిపాటి మెజారిటీ మాత్రమే లభించడంతో పాటు, పార్టీ కోసం శ్రమించిన వారు అనేకులు బయట ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం కత్తిమీద సాములాంటిది. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి పూర్తి అండగా ఉన్నప్పటికీ శాసనసభ్యులను విశ్వాసంలోకి తీసుకుని కదలాల్సి ఉంటుంది. సుస్థిర, సమర్థ ప్రభుత్వాన్ని అందించడం ద్వారా ముందుకు సాగడం ప్రస్తుతం రేవంత్ రెడ్డికి కత్తి మీద సాము లాంటిదే. సొంత పార్టీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఒక ఎత్తయితే..విపక్ష బీఆర్ఎస్ విసిరే సవాళ్లను కూడా పసిగట్టి ముందుకు సాగాల్సిన ఉంటుంది. గెలిచినా అధికారం కోల్పోయామన్న విపక్షంలో ఉన్న ఎమ్మెల్యేల బాధ మరో వైపు ఉన్న ప్రస్తుత తరుణంలో ఇప్పుడంతా ఎవరు ఎటువైపు దూకుతారన్న చర్చ తెలంగాణలో ప్రధాన అంశంగా ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. వారంతా ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి విపక్షంలో ఉన్నారు. ఎందుకంటే పార్టీ మారడం ఎంత సులువో గతంలో బిఆర్ఎస్ దారిచూపింది. అందుకే కాంగ్రెస్ ముందు జాగ్రత్తగా కొందరు ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేసింది. అయితే మిగతా వారు అంతా కట్టగట్టుకుని వస్తారని భావించారు. కానీ అలాంటి అవకాశం లేకుండా బిఆర్ఎస్ జాగ్రత్తలు తీసుకుంది. ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసింది. కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానం మాటే శిరోధార్యం. అటు వారిని మెప్పించాలి. అధిష్టానానికి అందే ఫిర్యాదులకు సమాధానం ఇవ్వాలి. అలాగే ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఇవన్నీ కనిపెట్టుకుని రేవంత్ రెడ్డి ముందుకు సాగాలి. అప్పుడే సమర్థుడైన నేతగా సాగుతారు. ప్రజాదర్బార్ నిర్వహించడం, విద్యుత్ శాఖ పనితీరును సమీక్షించడం, చకచకా నిర్ణయాలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డికి తన పదవిని సుస్థిరం చేసుకోవడంతో పాటు హామీలు అమలు చేయడం ద్వారా ఎదురులేని నేతగా ఎదగడానికి కృషి చేయాలి. తక్కువ సమయంలో ఇచ్చిన హామీలను చకచకా అమలు చేయగలగాలి. తానేమిటో నిరూపించుకుని ప్రజలతో మంచి అనిపించుకోవాలి. కేసీఆర్‌ను మించిన నేతగా పేరు తెచ్చుకుంటేనే రాజకీయంగా రేవంత్ నిలదొక్కు కోగలడు. అందుకే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే.. తాను మరింత బలపడాల్సిన పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంది.

# కుల గణన కాదు..ప్రజలను ఏకం చేయాలి

**దేశమంతా ఒక్కటే అన్న భావన రావాలి**
**ఉమ్మడి పౌరస్మృతితోనే అది సాధ్యం**



**న్యూఢిల్లీ :** కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కని పిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయ పార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటంగాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్రజెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు. మతపరమైన ఆచారాలు, సంప్రదాయాలకు అతీతంగా దేశంలోని పౌరులందరికీ ఒకే చట్టం వర్తించాలన్నది బిల్లు లక్ష్యం. నిజానికి మతాచారాలు ఎవరికి వారు నిర్వహించుకోవచ్చు. మర్డర్లు, రేపులు, దొంగతనాలు, పెళ్లిల్లు చేసుకునే సమయంలో చట్టం అందిరికీ ఒకేలా ఉండాలి. అంటే.. పెండ్లిళ్లు, విడాకులు, వారసత్వం, దత్తత, జీవన భృతి అంటే..భరణం, మనోవర్తి, ఇతరత్రా మొదలైన అన్ని అంశాల్లో కుల, మత, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ ఒకే చట్టం ఉండాలన్న విశాల దృక్పథాన్ని విపక్షాలు అడ్డుకుంటున్నాయని గుర్తించాలి. నిజానికి దేశంలో ఇప్పటి వరకు మతపరమైన చట్టాలే ఉన్నాయి. హిందూ వివాహ, వారసత్వ చట్టాలు, షరియా లాంటి ముస్లిం పర్సనల్ చట్టాలు అమలవుతున్నాయి. వీటివల్ల ఎన్ని గందరగోళాలు వస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. అందరిదీ ఒకే రక్తం అంటున్న వారు అందరికీ ఒకే రకమైన న్యాయం,చట్టం ఉండాలన్న సోయిని మరచి వ్యవహరిస్తున్నారు. మన దేశం ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని, సర్వమత సమానత్వాన్ని పాటించాలని, అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని రాజ్యాంగంలో అనేక అంశాలను చేర్చారు. కానీ ఇన్నేళ్లయినా కుల మతాల కారణంగా ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం దేశంలో చూస్తున్నాం. కులమతాలు వారి ఆచార వ్యవహారాలు ఇంటికే పరిమితం కావాలి. భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా అమలు కావాలంటే ఏకభావన రావాలి. సమాన హక్కులు ఉండాలి. ప్రజలంతా ఒక్కటే అన్న భావన పాదుకొల్పాలి. ఇంకా పేదలను పేదలుగా, మైనార్టీలను ఇంకోరకంగా చూసే సంస్కృతి పోవాలి. దానిని వదిలి కులగణన చేయాలన్న తీరు సరికాదాఉ. ప్రతి ఒక్కరూ మనమంతా ఒక్కటే అన్న భావన కోసం చేసే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా స్వాగతించాల్సిందే. ప్రజా వ్యతిరేక చర్యలను రెచ్చగొడుతూ.. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య మతాల పేర్లతో వైషమ్యాలను సృష్టిస్తూ భౌతికంగా దాడులు చేసుకునే వాతావరణాన్ని దూరం చేయాలి. అనేక భాషల ప్రజలు, అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే సత్ సాంప్రదాయం భారత ప్రజల మధ్య ఉన్నది. అది ఇక నిరంతరంగా సాగాలి. మతాల ఆధారంగా చట్టాలు ఉండరాదు. ప్రజల ఆధారంగా చట్టాలు ఉండాలి. రాజకీయ పార్టీలు కళ్లు తెరవకుంటే నష్టపోయేది ప్రజలే. ప్రజలు ఈ విషయం లో రాజకీయ పార్టీలను నిలదీయాలి.

# పచ్చదనం కాదు... ప్రాణ సంకటమే..

**- హరితహారంలో విరివిగా నాటిన కానోకార్పస్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం స్తంభంపల్లి (పీపీ) పల్లె ప్రకృతి వనంలో ఏ పుగా పెరిగిన కానోకార్పస్ చెట్లు

తెలంగాణ హరితహారంలో పచ్చదనం పేరుతో నాటిన మొక్కలు ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చి పెడుతున్నాయి. మొక్క దశలో కంటికి ఇంపుగా కన్పించి పెరిగి వృక్షంగా మారి ప్రాణ సంకటంగా మారుతున్నాయి. ఇవేంటని ఆలోచిచేస్తున్నారా... అదేనండీ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా పల్లె నుంచి పట్టణం వరకు నాటిన కానోకార్పస్ మొక్కలు... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది కానో కార్పస్ మొక్కలను ఒక ఉద్యమంలా నాటిన సంగతి తెలిసిందే. అయితే గత ఏడాది కాలంలో ఈ మొక్కల పెంపకంపై విస్తృత ప్రచారం జోరందుకుంది. ఈ కానోకార్పస్ మొక్కలు నిషేధిత మొక్కలని తేలడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనల పర్వం మొదలైంది. పల్లె నుంచి పట్టణం వరకు నాటిన మొక్కలను వెంటనే తొలగించాలంటూ ప్రజల నుంచి నిరసనలు మొదలు కాగా కొన్ని ప్రాంతాల్లో మొక్కలను తొలగింపు చర్యలు చేపట్టారు. పచ్చని పల్లెల్లో పల్లె ప్రకృతి వనాల పేరుతో ఈ విషపు మొక్కలను నాటడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పల్లె ప్రకృతి వనాల్లో... విషపు మొక్కలు...!**

రాష్ట్ర వ్యాప్తంగా 11,373 గ్రామ పంచాయతీల్లో 3,674 పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. వీటిలో ఎక్కువగా కానోకార్పస్ మొక్కలనే నాటారు. అందంగా, ఆకర్షణీయంగా ఉంటాయని ఈ మొక్కలనే పెంచుతున్నారు. తొందరగా పెరగడంతో పాటు పశు, పక్షాదుల నుంచి వీటికి ఎలాంటి ముప్పు ఉండదని ప్రభుత్వం ఈ మొక్కలపైనే మొగ్గు చూపింది. హరితహారంలో ముప్పైశాతం వరకు ఈ మొక్కలనే నాటడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎటు చూసినా ఈ మొక్కలే దర్శనమిస్తున్నాయి. రెండేండ్ల క్రితం నాటిన ఈ మొక్కలు నేడు మహావృక్షాలుగా మారి పచ్చదనంతో కనిపిస్తున్నా, వీటినుంచి వచ్చే విషపు వాయువుతో ప్రజలు శ్వాసకోశ వ్యాధుల పాలవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తక్కువ సమయంలో ఎక్కువగా పెరిగే మొక్కల్లో విష వాయువు ఉండడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికీ అనేక గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాల్లో కానోకార్పస్ మొక్కలే పెరుగుతుండటం విశేషం.

**విదేశాల్లో కానోకార్పస్‌పై నిషేధం...!**

విషపు చెట్లుగా పేర్కొనే కోనోకార్పస్ మొక్కలను నాటడాన్ని ఇప్పటికే పలు దేశాలు నిషేధం విధించినట్లు తెలుస్తోంది. దుబాయ్‌లో అయితే ఈ చెట్లను వేళ్లతో సహా పెకిలించారు. ఈ మేరకు హైదరాబాద్ అర్బన్ బయోడైవర్సిటీ విభాగం కూడా ఇదే నిర్ణయాన్ని తీసుకుంది. ముఖ్యంగా జనావాసాలైన వీధుల్లో, పైపులైన్ల పైన, రహదారుల పక్కన అస్సలు నాటొద్దని కేంద్ర కార్యాలయం అన్ని సర్కిల్ ఆఫీసులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఇక్కడే కాదు.. పరిశోధకుల హెచ్చరికలతో పూణే నగరపాలక సంస్థ అధికారులు కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా నాటే మొక్కల్లో కోనోకార్పస్‌ను చేర్చొద్దని నిర్ణయించారు. అలాగే యూపీలోని కొన్ని స్థానిక సంస్థలూ ఇదే నిర్ణయానికొచ్చాయి. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ కూడా ఆ మొక్కలపై బ్యాన్ విధించింది. కాని రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ చెట్లు విరివిగా దర్శనమిస్తున్నాయి. పలు నగర పాలకసంస్థ పరిధిలోని ప్రధాన రోడ్డు డివైడర్లలో ఎక్కువగా ఈ మొక్కలే కనిపిస్తున్నాయి. అయినా ఈ మొక్కలపై ఎలాంటి బ్యాన్ లేకపోవడంతో పాటు నగరపాలక సంస్థ అధికారులు విషపు మొక్కలకు ప్రతి రోజూ నీరు పోసి మరీ పెంచుతుండటం విశేషం.

**కొమ్మను నాటినా బతికే గుణం...!**

కానోకార్పస్ చెట్టు కొమ్మను మట్టిలో నాటితే చాలు ఈ మొక్క బతికేస్తుంది. చాలా తక్కువ టైంలో ఏపుగా పెరుగుతుంది. దీంతో వివిధ రాష్ట్రాలు ఇతర దేశాల నుంచి ఈ మొక్కలను దిగుమతి చేసుకుని నాటారు. చాలా తక్కువ టైంలో కానోకార్పస్ జాతి మొక్క దేశం మొత్తం విస్తరించింది. తెలంగాణ పలు ప్రాంతాల్లో ఈ మొక్కలను హరితహారంలో భాగంగా పల్లె నుంచి పట్టణాలు, నగర పాలక సంస్థల పరిధిలో ఈ మొక్కలను రాష్ట్రమంతా విస్తరించాయి.

**పుప్పొడితో శ్వాసకోశ వ్యాధులు...!**

చూడడానికి అందంగా కనిపించే కోనోకార్పస్ చెట్టు పూలదశకు వచ్చిన సమయంలో వాటి నుంచి వచ్చే పుప్పొడి రేణువులో శ్వాస కోశ సంబంధిత వ్యాధులకు దారి తీస్తోంది. ఈ వృక్షాలతో అటు ప్రజలకు ఇటు పక్షులకు ఎలాంటి ఉపయోగం లేదు. ఈ చెట్టు పువ్వు నుంచి వెలువడే రేణువులే శ్వాసకోశ వ్యాధులకు కారణం అవుతున్నాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దీని నుంచి వచ్చే పరాగరేణువులు శ్వాస ద్వారా మన ఊపిరితిత్తుల్లోకి చేరి శ్వాస వ్యవస్థనే దెబ్బ తీస్తుందని అంటున్నారు. ఎలర్జీ, ఇతర చర్మ వ్యాధులకు కూడా కారణమవుతోంది. ఎలర్జీ ఉన్నవారు కూడా ఈ చెట్లతో ఇబ్బందులు పడుతున్నారు.

**వెల్లువెత్తుతున్న నిరసనలు...!**


కానోకార్పస్ మొక్కలను బ్యాన్ చేస్తూ జీహెచ్ఎంసీ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే వృక్షాలుగా మారిన కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని కూడా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ మేరకు పలు ప్రాంతాల్లో మొక్కల తొలగింపు ప్రారంభమైందని, రాష్ట్ర వ్యాప్తంగా కూడా హరితహారంలో ఈ మొక్కలను నాటవద్దంటూ ప్రభుత్వం కూడా ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇప్పటికే వృక్షాలుగా మారిన వాటిని ఏమి చేయాలో తెలుపకపోవడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. దీంతో ఈ మొక్కలను తొలగించాలన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లను కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేస్తున్నారు.

**మున్సిపల్ సర్వసభ్య సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మాణాలు...!**

పచ్చదనం పేరుతో నాటిన వృక్షాలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారే పలు మున్సిపల్ సర్వ సభ్య సమావేశాల్లో చెట్లను తొలగించాలనే ఏకగ్రీవ తీర్మాణాలు అవుతున్నాయి. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు ఈ తీర్మాణం చేసి మొక్కలను తొలగిస్తున్నారు. ఇదే తరహాలో అనేక మున్సిపల్ కార్యాలయాల్లో కానోకార్పస్ మొక్కలు తొలగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అయితే అధికారికంగా ప్రభుత్వం నుంచి ఎలాంటి జీఓలు, ఆదేశాలు జారీ చేయకపోవడంతో అనేక గ్రామాల్లో ఇంకా ఈ వృక్షాలు దర్శనం ఇస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, పాలకులు, అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలకు హాని కల్గించే కానోకార్పస్ మొక్కలను పూర్తిగా తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# తిరుమలలో నేడు పున్నమి గరుడ సేవ

తిరుమలలో ఇటీవల శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. గురువారం అక్టోబర్17న పౌర్ణమి సందర్భంగా నెలవారీ గరుడ సేవ జరగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామి గరుడ వాహనంపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇక, దసరా పండగ సెలవులు ముగిసినప్పటికీ తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనానికి కంపార్టుమెంట్లనీ నిండి వెలుపల క్యూలైన్లలో భక్తులు వేచిఉన్నారు. దీంతో టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం పడుతుండగా, దర్శన టికెట్లు లేని భక్తులకు 20 గంటల్లో స్వామివారి దర్శనం లభిస్తున్నది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులకు 5 గంటల సమయం పడుతుంది.ఇక సోమవారం అర్ధరాత్రి వరకు 75,361 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 28,850 మంది భక్తులు తలనీలాలు సర్పించుకున్నారు. కానుకల రూపంలో హుండీలో రూ.3.61 కోట్ల ఆదాయం సమకూరినట్టుగా టీటీడీ వెల్లడిరచింది. కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిని దర్శించుకునేందుకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తుంటారు. నిత్యం వేలాది మంది భక్తులు తిరుమల చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. శ్రీవారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించిపోతాయని భక్తుల నమ్మకం.



# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

**- కనీస మర్యాద పాటించడంలో విఫలం - అధికారం లేకపోతే బయటకు రాని వైనం**

**హైదరాబాద్ :** కెసిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు. అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌథం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే.

## విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**- కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్**



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 16(నినాదం న్యూస్ )**
చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని వక్తలు పేర్కొన్నారు. ఉమ్మడి వీరారం గ్రామ పంచాయతీలో గత మూడు రోజులపాటు కోలా హాలంగా ఎంతో ఉత్సాహంగా సాగిన ఉమ్మడి వీరారం క్రికెట్ లీగ్ అందరి సహకారంతో మంగళవారం రోజు ముగిసింది. విజయదశమిని పురస్కరించుకొని దాతల సహకారం తో యువకుల కేరింతలతో గ్రామాల్లోని చిన్న పెద్ద అంతా కలిసి సంయుక్తంగా ఈ టోర్నని విజయ వంతం చేశారు. గెలుపు పొందిన క్రీడాకారులకు బహుమతులు పొందగా ఓడిన జట్లు క్రీడా స్ఫూర్తిని చాటాయి. ప్రతి ఏటా ఈ క్రీడా స్ఫూర్తి గ్రామ యువత ఐక్యత తీసుకోని అదేవిధంగా కొనసాగాలని, టోర్నీ విజయానికి యువకులం దరికి స్పాన్సర్‌గా నిలిచిన జరుపుల విజయ్ నాయక్,అజ్మీర భవసింగ్, బానోతు సురేష్, గుగులోతూ సోమ వారికి నిర్వహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా టోర్నీ అనగానే యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ నింపేందుకు నగదు బహుమతులు స్పాన్సర్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అన్నారు. యువ నాయకులు బానోత్ మహేష్, భూక్య మంగిలాల్ గూగులోతూ నరసింహ, బాణో త్ ప్రసాద్, గూగులోత్ కళ్యాణ్, చరణ్, మదు, నవీన్, ఉదయ్, సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**- తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సుకుమార్**

**మంగపేట, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :**



ములుగు జిల్లాలో రవాణా సౌకర్యం లేని ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షులు రాజమల్ల సుకుమార్ కోరారు. బుధవారం ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో స్థానిక విలేకర్లతో రాజమల్ల సుకుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా బస్సు సౌకర్యం లేని మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం, కత్తిగూడెం, దోమెడ, నిమ్మగూడెం, సంఘంపల్లి, చింతకుంట, వాగొడ్డుగూడెం, కోమటిపల్లి తదితర గ్రామాలలో 80 శాతం జనాభా పేద వర్గాల వారు ఉన్నారని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే వాహనాలు అందు బాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఇక్కడి ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందని కావున ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించవలసిందిగా సుకుమార్ కోరారు.

## టిప్పర్ - బైక్ ఢీ

**- విద్యార్థి మృతి, ఇద్దరి పరిస్థితి విషమం**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. టిప్పర్ బైక్ ఢీ కొన్న ప్రమాదంలో విద్యార్థి ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. భూపాలపల్లి మండలం పెద్దాపురం గ్రామ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గణపురం మండలం పరుశరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జంగుపల్లి గ్రామానికి చెందిన పేరాల వెంకటేశ్, జక్కరాజు జస్వంత్, వేముల బన్ని అనే ముగ్గురు విద్యార్థులు ద్విచక్ర వాహనంపై సమీప గ్రామమైన పెద్దాపురానికి వెళ్లి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఇసుక టిప్పర్ లారీని ఢీకొట్టారు. దీంతో బైక్‌పై ఉన్న పేరాల వెంకటేశ్ (14) అక్కడికక్కడే మృతి చెందగా జస్వంత్, బన్నీలకు తీవ్రగాయాలయ్యాయి. వెంకటేష్ చెల్పూర్ లోని ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈ ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను 108లో భూపాలపల్లికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలానికి 15 మంది కొత్త టీచర్స్

**మంగపేట, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :**



ములుగు జిల్లా మంగపేట మండలానికి కొత్తగా 15 మంది టీచర్లను జిల్లా విద్య శాఖ అధికారులు నియమించినట్లు మంగపేట మండల విద్యాశాఖ అధికారిణి పి. మేనక తెలిపారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన కొత్త టీచర్లకు మంగళవారం జిల్లా విద్యా శాఖ అధికారి కౌన్సిలింగ్ నిర్వహించి స్కూల్స్ కేటా యించడం జరిగిందని, మంగపేట మండ లానికి 15 మంది టీచర్లను కేటాయించగా అందులో 14 మంది ఉపాధ్యాయులను వారికి కేటాయించిన పాఠశాలలో బుధవారం జాయిన్ చేసుకున్నట్లు మంగపేట మండల విద్యాశాఖ అధికారిణి పి. మేనక తెలిపారు. పాఠశాలలలో జాయిన్ అయిన ఉపాధ్యాయులకు మంగపేట మండల విద్యాశాఖ అధికారిణి పి. మేనక శు భాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులంతా అందరికి ఆదర్శంగా నిలుస్తూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.


## గ్రామ పంచాయతీ వర్కర్ అంజయ్య కుటుంబానికి పరామర్శ

**తుంగతుర్తి,అక్టోబర్ 16(నినాదం న్యూస్):** నాగారం మండల పరిధిలోని వర్ధమనుకోట గ్రామపంచాయితీ వర్కర్ అంజయ్య ఇటీవలే మృతి చెందగా బుధవారం నాగారం మండల గ్రామ పంచాయతీ సిబ్బంది యునియన్ ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం మృతుని కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి సంకోజ్ నాగచారి,ఉపాధ్యక్షులు మైనర్ పరశురాములు, వెంకటయ్య,వెంకట రాములు, కొమురయ్య,మహేష్,సోమన్న,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి**

**చౌటుప్పల్,అక్టోబరు 16(నినాదంన్యూస్):**
ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం చౌటుప్పల్ మున్సిపల్‌లోని 30,31,34,35,36,37,38 పోలింగ్ బూత్‌లలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి ఉన్న హామీలే అమలు చేయలేక ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి ఇందిరమ్మ కమిటీలు గ్రామాలలో వేస్తున్నారని, ఈ కమిటీలతో ఒరిగేది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, దాసోజు బిక్షమాచారి, ఆలే చిరంజీవి ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, కడారి ఐలయ్య, కానుగు శేఖర్, కంచర్ల వెంకట్ రెడ్డి, గజం ఆనంద్, ఇటికాల దామోదర్ రెడ్డి, బత్తుల రాజశేఖర్, గోశిక నరహరి, బడుగు ధనుంజయ, బాతరాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**- ప్రతి ఇంటింటికి మంచినీటిని అందించాలని కార్యదర్శులపై ఆగ్రహం**



**ఆళ్లపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామ పరిధిలోగల బోడాయికుంట, నడిమిగూడెం పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటింటికి సురక్షితమైన మిషన్ భగీరథ నల్ల నీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహించారు. వారం రోజుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని త్వరలోనే ఈ నెల ఖారు లోపు ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలని ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రజలకు చేరవేయాలని సూచించారు. రానున్న రోజుల్లో యూత్‌కు జాబ్ నోటిఫికేషన్లు పడతాయని చదువుకున్న నిరుద్యోగ యువత సంబంధిత జాబుకు అప్లై చేసుకుని మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ప్రతి ఇంటికి తెల్ల రేషన్ కార్డు బదులుగా ప్రభుత్వం ఇంటింటికి సర్వే చేసి ప్రతి ఒక్క కుటుంబానికి ఫ్యామిలీ కార్డు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి



గుండాల మండల స్థాయి టోర్నమెంట్ ఫైనల్లో గెలుపొందిన చింతకుంట టీం, రన్నర్‌గా రాఘవపురం టీం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి సీల్డ్ అందజేశారు. తదనంతరం రాయగూడెం గ్రామంలో ప్రజల సమస్యలపై గ్రామంలోని గ్రామస్తులతో ముఖాముఖి సమీక్ష సమావేశం నిర్వహించి ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శకుంతల, ఎంపీడీవో శ్రీను, ఆర్ఐ రామయ్య, బుల్లిబాబు, ఇరిగేషన్ ఏఈ గణేష్, వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్, ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర, సూపర్వైజర్ విజయ కుమారి, విద్యాశాఖ ఎంఈఓ శాంతారావు, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, అనురాధ, జబ్బార్,టీఏ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య, వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య, పడిగ సమ్మయ్య, తాళ్లపల్లి వెంకన్న, వాసం శ్రీకాంత్, పాయం సత్యనారాయణ, సుతారి కృష్ణ, కాంతు, భరత్, బూర్ణ రవి, వీరభద్ర చారి, వగలబోయిన సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుర్రకమల, సునీత, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి

**- ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**



**ఆళ్లపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్**
ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలి అని ఎమ్మెల్యేకు ఎస్జీటీలు వినతి పత్రం ఇచ్చారు. ఓల్డ్ పెన్షన్స్ స్కీం, టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్‌లో ఎస్జీటీలకు ఓటు హక్కు కోసం మర్కోడు కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, షేక్ మహమూద్ పాషా 108 రోజుల ఫలహార దీక్ష చేస్తున్న విషయం తెలిసిందే. జూలై 1, తేదీ న మొదలైన 108 రోజుల ఫలహార దీక్ష అక్టోబర్ 16తో ముగుస్తుంది. పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఆళ్లపల్లి మండలం పర్యటనలో భాగంగా నడిమిగూడెం పంచాయతీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం ఇవ్వడంతో దీక్ష ముగిసిందని పాషా తెలిపారు. దీక్ష విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేస్తాను అని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పాషా తెలిపారు. ప్రభుత్వ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోతే రానున్న రోజుల్లో జిల్లా, రాష్ట్ర ,దేశ కేంద్రాల లో నిరసన, నిరాహార దీక్షలు చేయడానికి కూడా వెనుకాడ బోనని పాషా తెలిపారు. 108 రోజుల పాటు దీక్ష చేయడానికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లుగా పాషా తెలిపారు.

### చిన్నారి బాలుడికి కుక్క కాటు

**ఆళ్లపల్లి అక్టోబర్ 16 నినాదం న్యూస్**



మండల పరిధిలోని అనంతోగు గ్రామపంచాయతీలో కుక్కల స్వర విహారం కు చిన్నారులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే... అదే గ్రామానికి చెందిన పూనెం వినోద్, రేణుక దంపతుల నాలుగు సంవత్సరాల చిన్నారుడు రిత్విక్ జాయిన్ ఇంటిదగ్గర చిన్నారుడు ఆడుకుంటున్న సమయంలో బాలుడికి కుక్క కాటు వేయడంతో వెంటనే తల్లిదండ్రులు గమనించి హుటాహుటిన స్థానిక పీహెచ్సీ కేంద్రం కు వచ్చి ప్రథమ చికిత్స అందించారు.

## సారూ.. ఎర్రగుంట గ్రామానికి ఉపాధ్యాయున్ని నియమించండి



**పినపాక, అక్టోబర్ 16,నినాదం న్యూస్**
ఎర్రగుంట గ్రామానికి ఉపాధ్యాయుని నియమించం డి సారూ అంటూ ఆ గ్రామస్తులు కోరుతున్నారు. పినపాక మండలం ఉప్పాక పంచాయతీ ఎర్రగుంట గ్రామంలో ఆదివాసులు దాదాపు 25 సంవత్సర ముల నుండి జీవనం సాగిస్తున్నారు. ఎర్రగుంట గ్రామంలో ముప్పై కుటుంబాలకి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓటు హక్కుని కూడ కలిగివు న్నాయి. అడవిలో దొరికే పండ్లు ఫలాలు తునికి పల్లు పాలపల్లు మురళి పల్లు ఈత పల్లు చిపిర్లు ఇప్పపువ్వులు ఇప్పగింజలు ముష్టి గింజలు సేకరించి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివాసుల బతుకులు చదువులేక నిరక్షరాస్యులు గా మిగిలిపోయాయి. భవిష్యత్తులే అంధకారంలో ఉండి ఒక పూట కూడా తిండి లేక అనేక ఇబ్బం దులతో కుటుంబాలను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొ ంది. తమ భవిష్యత్తు వలె మా పిల్లల భవిష్యత్ ఉండకూడదని సంకల్పంతో మా పిల్లల భవిష్యత్తుల ని ఉపాధ్యాయుడు ని నియమించి పిల్లల భవిష్య త్తు నీ తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు అనే ఆశ అని ఆది వాసులు కోరుతున్నారు. ఓట్లు అవసరం ఉన్నం తవరకు పదే పదే గ్రామానికి ప్రజా ప్రతినిధులు వచ్చి మేము మీకు కావాల్సిన పనులు మా పార్టీ చేస్తుంది అని చెప్పి ఓట్లు వేసిన తర్వాత గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడరని వాపోతున్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పందించి ఉపాధ్యాయుని నిర్మించుటకు కృషి చేయాలని కోరుతున్నారు. మా పిల్లల బంగారు భవిష్యత్తుని మండల అధికారులు జిల్లా అధికారులు స్పందించి





మా గ్రామానికి ప్రభుత్వ ఉపాధ్యాయుని నియమించి మా పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దండి అని వేడుకుంటున్నారు. తమ గ్రామంలో స్వచ్ఛంద సంస్థ పాఠశాలకు చిన్న రేకుల షెడ్డు ఏర్పాటు చేసి విద్యావాలంటరీ ద్వార పిల్లలకి చదువు చెప్పిస్తున్న కొన్ని కారణాల వలన పిల్లలు విద్యావంతులు కాలేక ఇబ్బందులు పడుతున్నారు. పినపాక మండల విద్యాశాఖ అధికారి స్పందించి ప్రభుత్వ ఉపాధ్యాయున్ని నిర్మించి మా పిల్లల కి మంచి భవిష్యత్తుని ఇవ్వగల రని పినపాక మండల విద్యాశాఖ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఉపాధ్యాయు డిని నియమించి మా గ్రామానికి న్యాయం చేయం డి అని ఎర్రగుంట గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**చింతపల్లి, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్)**
మండల కేంద్రానికి చెందిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గీయ ఎర్ర రవి పదవ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బుధవారం పనులు పంపిణీ చేశారు. అంతకుముందు మండల కేంద్రంలోని బస్టాండ్ లో నిర్మించిన ఎర్ర రవి స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, ఎర్ర చిన్న, నల్ల సతీష్, అశోక్, మనోహర్ , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి

**- ఆర్డీవోకు ఎస్ఎఫ్ఐ వినతి**



**చౌటుప్పల్ అక్టోబర్ 16 (నినాదం న్యూస్):**
రోడ్డు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి అని చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ఆర్డీవో కార్యాలయం లో ఆర్డీవో శేఖర్ రెడ్డికి ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం నాడు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు మాట్లాడుతూ బంగారు గడ్డ నుండి తంగడపల్లి రోడ్డుకు వెళ్లే దారిలో 250 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డును డ్రైనేజీ పైపుల గురించి త్రోవి పనులు పూర్తి చేయకుండా అలా ఉంచడంతో ఆ దారిలో ఉన్న మండల విద్యా కార్యాలయం, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సుమారు మొత్తం 700 మంది విద్యార్థులు ఆ దారి గుండా వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆర్డీవోకు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు ఇబ్బంది జరగకుండా చూడాలని ఆయన కోరారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కూడా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, బండారి విక్రమ్, అజేందర్, సందీప్, ప్రవీణ్, సాగర్, శివమణి తదితర ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్‌గా నరేందర్

**మంగపేట, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్) :**



ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ములుగు జిల్లా మంగపేట మండలంలోని నర్సింహాసాగర్ గ్రామానికి చెందిన మురుకుట్ల నరేందర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మురుకుట్ల నరేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, మానిటరింగ్ కమిటీ మెంబర్ గా తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

# బీరు బాంబులను నిర్వీరామం చేసిన భద్రత బలగాలు

**పేలుడు దాటికి భారీ గోతులు - సంఘటనా స్థలంలో కమ్ముకున్న పొగలు**

**మణుగూరు అక్టోబర్ 16( నినాదం న్యూస్) :**
ప్రతీకా రచర్యలతో రగిలిపోతున్న మావో యిస్టులు శత్రు సైన్యాన్ని హతమార్చేందుకు భారీ కుట్రకు తెర లేపారు. తెలంగాణ చత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న పూసుగుప్ప దండ కారణ్యంలో బీరు సీసాలో ఐఈడి బాంబులు కలకలం లేపింది. భారీ కుట్రాకు మావోయిస్టు అగ్రనేత లిబరేషన్ ఆర్మీ గెరిల్లా కమాండర్ సిగ్మా దండకారణ్యం జోనల్ కమిటీ సభ్యుడు దామోదర్ లాంటి కీలక సభ్యులు, ప్రమయంతో బీర్ బాంబులు కుట్ర జరిగినట్లు పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. పూసుకుప్ప ప్రాంతంలో మావోయిస్టుల అమర్చిన బీరు బాంబుల ను భద్రత బలగాలు బాంబు స్కాడ్ నిపుణులతో నిర్వీరామం చేశారు. ప్రమాదవశాత్తు బీర్ బాంబులు పేలుడు జరిగి ఉంటే పోలీసులకు భారీ నష్టంతో పాటు భారీ విస్పోటం జరిగి ఉండేదని నిపుణులు అంచనా వేస్తున్నారు. బీర్ బాంబులను నిర్వీరామం చేసే సమయంలో భారీ విస్ఫోటంతో కూడిన శబ్దంతో పాటు దట్టమైన పొగలు అమలుకొని, గాజు ముక్కలు ఇనుప రవ్వలు చెల్లా చదరంగా పడి ఉండటాన్ని భద్రత దళాలు గమనించాయి. బాంబులు నిర్వీరామం చేసే సమయంలో 15 అడుగులు ఎత్తు వరకు మట్టి ఎగిసిపడడాన్ని అందరినీ ఆశ్చర్య పరిచింది. సంఘటన ప్రదేశంలో భూమి కూడా 8 అడుగులు పెద్ద గొయ్యి అగాధం ఏర్పడినట్లు తెలుస్తుంది. సంఘటన ప్రదేశాలలో భారీ విస్పోవడానికి చెందిన ఆధారాలు బట్టి చూస్తే పోలీసులకు పెను ప్రమాదం తప్పినట్లేనని పరిశీలకులు భావి స్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు కీలక



నేత సిగ్మా ప్రధాన అనుచరుడు నీ భద్రత దళాలు అదుపు లోకి తీసుకుని విచారించగా, మావోయిస్టు కుట్ర మొత్తం బట్టబయలు అయింది. ఇప్పటివరకు మావోయిస్టు పార్టీ క్లస్టర్ క్లైమూర్స్ రాకెట్ లాంచర్‌తో విసిగిపోయిన మావోయిస్టులు, సరికొత్త పద్ధతిలో బీర్ బాంబులు ప్రయోగా త్మకంగా ఉపయోగించినట్లు సమాచారం. తెలంగాణ చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన ఇంటెలిజెన్స్ వర్గాలు సకాలంలో స్పందించడంతో మావోయిస్టు కుట్రాలను ఎత్తుగడలను భద్రత బలగాలు అవలీలగా తిప్పికొట్ట కలిగాయి. మావోయిస్టు హెచ్చరికల నేపథ్యంలో భద్రత బలగాలు మరింత కట్టు దిట్టమైన భద్రతతో దండకారణ్యం లో దూసుకొని పోతున్నాయి.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి, అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని శివ సాయి జిన్నింగ్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట రైతుల కోసం ప్రభుత్వం రూ.7521 మద్దతు ధరను ఇస్తుందని తెలిపారు. 12 శాతం ప్రేమ ఉన్న పత్తి కొనుగోలు కోసం రూ.7521 చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండా రైతుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం ప్రతి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన అన్నారు. అదే సమయంలో రైతులు తమ పత్తిని పూర్తిగా ఎండబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన కోరారు. రైతులు తెచ్చిన పత్తి తేమ విషయం లో కొనుగోలుదారులు కొంచెం సడులింపు ఇవ్వాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వరి పంటకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ ఇస్తున్న ఘనత కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో రైతు భరోసా కింద 7500 ఒక పంటకు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏడాదికి ఒక రైతుకు 15000 రూపాయలను ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా కేవలం సేద్యం చేస్తున్న రైతుల కోసమే ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ మాదిరిగా అత్యధిక భూములు ఉన్న వారికి, అత్యధిక సంపన్నులకు ఈ పథకం వర్తించబోదని ఆయన స్పష్టం చేశారు. నిజమైన రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు.

## ఎన్ఆర్ఐ రావెళ్ల సాయి శ్రీకి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అభినందనలు

**- సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడకు పేరు తేవా**



**కోదాడ, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న రావెళ్ల కృష్ణారావు కుమార్తె అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని, అభిమానంతో అమెరికా నుండి దసరాకు తిరిగి ఇండియా వచ్చారు. దసరా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని, సందడి చేశారు. అమెరికా వెళుతున్న సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి కలిసి అభినందించారు. సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడ పట్టణానికి పేరు తేవాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణ నివాసంలో ఆమె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబుతో కలిసి రాయల సాయిశ్రీకి అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమూరి విద్యాసాగర్ రావు, సుంకర నాగయ్య, లైటింగ్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జిల్లా పరిషత్ నూతనకల్ నూతన పిడిగా నాగేందర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల నూతన ఫిజికల్ డైరెక్టర్(స్కూల్ అసిస్టెంట్)గా చెరుకు నాగేందర్ జాయిన్ అయ్యారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సి ఫలితాల్లో ఫిజికల్ డైరెక్టర్ విభాగంలో టాపర్‌గా నిలిచిన ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాములు నాయక్ ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు. జిల్లాలో ఉన్న ఏకైక పోస్టును సాధించుకున్న నాగేందర్‌ని ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో పాటు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, అభినందించి,నూతనకల్ పాఠశాలకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో టీపీటియు మండల అధ్యక్షులు బత్తుల ఉపేందర్, వివిధ సంఘాల నాయకులు ఇరుగు సోమయ్య,లింగారెడ్డి, సోంబాబు,శ్రీనివాస్,ఇరుగు యాదగిరి, అబ్రహాం,నాగయ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ లక్కీడ్రాలో కారు గెలుపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
సిఎంఆర్ షాపింగ్ మాల్ బిగ్గెస్ట్ ఫెస్టివల్ ధమాకాలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ చేతుల మీదుగా తీసిన లక్కీ డ్రాలో తమ కూతురు ఆధ్య పేరు మీద కారును గెలుపొందడం సంతోషంగా ఉందని విజేతలు మామిళ్ల పెల్లి అచ్యుత్ కుమార్, ఉష దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దసరా పండుగ పురస్కరించుకుని నూతన డ్రెస్ కొనేందుకు షాపింగ్ మాల్‌కి వెళ్ళామని కొనుగోలు అనంతరం షాపింగ్ మాల్ వారి ఇచ్చిన కూపన్ లక్కీ బాక్స్‌లో వేసినట్లు తెలిపారు. నవంబర్ 21న తమ కూతురు మొదటి పుట్టినరోజు ఉండడంతో పాపే తమకు గిఫ్ట్ ఇచ్చినట్లుగా భావిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీఎంఆర్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొనసాగుతున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ ( అనంతగిరి), అక్టోబర్ 16 (నినాదం న్యూస్):**
అయ్యప్ప దీక్ష మాల ధరించిన స్వాములకు అనంతగిరి మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానంలో ఈనెల 14వ తారీకు నుండి 48 రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. అన్న దాన కార్యక్రమంలో భాగంగా బుధవారం మూడవ రోజు కొత్తగూడెం తండాకు చెందిన డీలర్ బానోత్ బాలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య, ఏడి దుర్గా ప్రసాద్ ,కొండపల్లి కిషన్ రావు, జి. ఉపేందర్, ఆలబోయిన కోటయ్య, గొల్ల పున్నయ్య, సంఘబోయిన ఉపేందర్, గాదం శ్రీను 250 మంది అయ్యప్ప స్వాముల పాల్గొన్నారు.



**సమగ్ర సమాచారంతో**

## తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం రూపకల్పన

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన సమగ్ర సమాచారంతోనే తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ చిత్రం 2024 పుస్తక రూపకల్పన చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు. బుధ వారం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థుల కొరకు ప్రణాళికా శాఖ రూపొందించిన తెలంగాణ సామజిక ఆర్థిక ముఖ చిత్రం-2024 పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసా యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఫార్మా స్యూటికల్స్‌తో సహా విభిన్న రంగాల ద్వారా రాష్ట్ర ఆర్థిక స్థితిని, రాష్ట్ర వ్యూహాత్మక స్థానం, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి సహాయక విధానాలు గణనీయమైన పెట్టుబడులు, ఆర్థిక వృద్ధి, సామాజిక అభివృద్ధి, కీలక ఆర్థిక సూచికలను క్రోడీకరించి ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో మన రాష్ట్రం ఎలా పురోగమిస్తోందో తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 తెలియజేస్తుందని ఆయన తెలిపారు. ఆర్థిక వృద్ధి, ఉపాధి అవకాశాలను తెలియ చేస్తూ ప్రణాళికా శాఖ ఈ పుస్తకాన్ని రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో వివిధ పోటీ పరీక్షలకు సిద్దమయ్యే అభ్యర్థులు, ఉపాధ్యాయులు, పరిశో దకులకు ఈ పుస్తకం ఉపయోగప డుతుందని ఆయన తెలిపారు. ఒక్కొక్క పుస్తకాన్ని రూ.150/-లకు ముఖ్య ప్రణాళికా అధికారి కార్యాల యం, ములుగులో విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి యం.ప్రకాష్, డిపిఆర్ఓ రఫిక్, డిప్యూటి ఎస్ఓ యూ.లక్ష్మి నారాయణ, డి.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో**

## వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం

**మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలనలో వార్డు ఆఫీసర్ల పాత్ర కీలకం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం వార్డు ఆఫీసర్‌లతో ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించు టకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిది లోని 66 డివిజన్‌లకు చెందిన వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిష్పక్షపాతంగా పారదర్శకంగా పరిశీలన జరపా లని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ 12 బృందాలచే కొనసాగుతున్నప్పటికీ అనుకున్న స్థాయిలో నిర్వహణ జరగనందున, ప్రభుత్వ ఆదే శాల మేరకు దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడానికి వార్డు అధికారులను ఇందులో భాగస్వాములను చేయడం జరుగుతున్నదని అన్నారు. గ్రేటర్ నగర పరిధిలో సుమారు 80 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిశీలన జరపాల్సి ఉందని ఇందుకోసం ఒక్కో వార్డు అధికారి సుమారు 1400 దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలని, పరిశీలన వేగవంతంగా జరిగేలా నిత్యం పర్యవేక్షించుటకు పర్యవేక్షణ అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తు దారులు అధికారులకు సహకరించి పరిశీలన సందర్భంలో సూచించిన ధృవ పత్రాలను అందజేయాలని మేయర్ తెలిపారు. అంతకు ముందు బల్దియా కౌన్సిల్ హల్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో వార్డు అధికారులకు దరఖాస్తుల పరిశీలన విధానాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు దృశ్య మాధ్యమం ద్వారా సంపూర్ణంగా వివరించి వార్డ్ ఆఫీసర్లు లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాజేందర్ రెడ్డి, సెక్రెటరీ విజయ లక్ష్మి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, టీపీఎస్ లు ఏర్షాద్, శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**టీపీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి**



**కోదాడ, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):**
క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని టీపీసీసీ డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయిమ్‌లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మహేం ద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కోదాడ నియోజకవర్గ స్థాయి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు.

ఓటమి విజయానికి నాంది అని క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాల న్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన మహేంద్ర యూత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి లగాన్ అండ్ టీం, తృతీయ బహుమతి పోలీస్ టీం, నాలుగవ బహుమతి క్యాంప్ టీంలు గెలుపొందాయి.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్, పంది తిరపయ్య, కర్ల సుందర్ బాబు, నాగరాజు,షేక్ మస్తాన్, షేక్ అలీమ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

**తూళ్ళ వీరేందర్ గౌడ్**



**చింతపల్లి , అక్టోబర్ 26(నినాదం న్యూస్)**
సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ కోరారు. మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ భూస్థాపితం అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఏర్పడిందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ప్రతి క్రియాశీల కార్యకర్త 100 సభ్యత్వాలు చేయించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, మాజీ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డేటి మధు, ఓబీసీ జిల్లా కార్యదర్శి శేఖర్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,రాజు, నీలా కార్తీక్, గంగలి వెంకటయ్య, పాలకూర్ల రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి

**ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం నిరసన**



**చౌటుప్పల్ అక్టోబర్ 16(నినాదం న్యూస్)**
ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ప్రైవేట్ డిగ్రీ కళాశాలలైన మాతృశ్రీ, గాయత్రి, నలంద కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం కలిసి మూడవ రోజు నిరసన కొనసాగించారు. ఈ మేరకు బుధవారం నాడు స్థానిక గాంధీ పార్కులో గల మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా నలంద డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ వి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని కోరారు. గత మూడు సంవత్సరముల నుండి కళాశాల బిల్డింగుల రెంటులు కరెంట్ బిల్లులు కట్టలేక అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగామొండి వైఖరి విధానానికి వ్యతిరేకంగా పట్టణంలోని అన్ని కళాశాలల యాజమాన్యం,అధ్యాపక బృందం కలిసి బంద్‌ను పాటిస్తున్నారని అన్నారు. ఈ బంద్‌లో మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి,గాయత్రి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు,నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్కలను దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
ములుగు జిల్లాలలో కొలువైన వనదేవతలు సమ్మ క్క సారక్కలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ మంగళవారం దర్శించుకున్నారు. మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు దంపతు లతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి అమ్మవార్లను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించారు. తమ మనవడి తలనీలాలు సమర్పించిన అనంతరం సమ్మక్క సారక్కల గద్దెల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క పూజా రులు మంత్రికి అమ్మవార్ల చీరె, పసుపు కుంకు మలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన జాతరను దిగ్విజయవం తంగా చేపట్టిందని గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరపున మంత్రిగా తాను,గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తమ కులదైవ మైన సమ్మక్క సారక్కలను ప్రతియేడు దర్శించుకో వడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ మంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రదాత అయిత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వన దేవతలు శక్తిసామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి ఆకాంక్షించారు.

## 19న ములుగు జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ఈ నెల 19న ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఐదుగురు కమిటీ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ ములుగు జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. 19న జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పెండింగ్ లో ఉన్న ల్యాండ్స్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవో లు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

## యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**



యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు యువజన సంఘాల నుండి దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర యువజన సంఘాల సమన్వ యంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘంలోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్నా చేసుకోకపోయినా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను హన్మకొండ న్యూ బస్టాండ్ సమీపంలో నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల 19 లోపు అందజేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరిమబాదులో దీపావళి పండుగ సందర్భంగా ఈనెల 30వ తారీఖున ఉర్సు గుట్ట వద్ద జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజలు వీక్షించటానికి తగు సదుపాయంలు ఏర్పాటు చేయిస్తానని మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి అన్నారు. 16వ తారీఖున నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఛాంబర్‌లో మేయర్ గుండు సుధారాణికి వినతిపత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం నరకాసుర వధ ఉత్సవాలకు రాను రాను ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున సదుపాయంలు పెంచమని అధ్యక్షులు మరుపల్ల రవి మేయర్ గుండు సుధారాణిని కోరినారు. ఈ కార్యక్రమంలో నరకాసుర వధ ఉత్సవ కమిటీ సహాయ కార్యదర్శి అవునూరి రామ్మూర్తి, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు దూడ కొమురెల్లి, మిర్యాల ఆదిత్య, కుండే రాజు, సభ్యులు మరుపల్ల శివ, తౌటం నరసింహ, గౌడ రాము, కొమ్ము రాజు, కుండే కుమార్, పాల్గొన్నారు.

## జడ్చర్ల డీఈఈగా చంద్రమౌళి బాధ్యతలు స్వీకరణ



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** జడ్చర్ల డివిజన్ విద్యుత్ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా చంద్రమౌళి బుధవారం తన కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మహబూబ్ నగర్ ఎస్ఈ కార్యాలయంలో డి ఈ టెక్నికల్ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. సకాలంలో పనులు చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తారని ఆయనకు మంచి గుర్తింపు ఉండడంతో ఆయన రాకపై జడ్చర్ల డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రాజపూర్ సబ్ డివిజన్ ఏడిఈగా నవీన్ కుమార్ బుధవారం తన కార్యాలయంలో బాధ్యత చేపట్టారు. ఆయన మహబూబ్ నగర్ స్టోర్ ఏడీఈగా పనిచేస్తూ బదిలీపై రాజాపూర్ ఏ డి ఈగా ఇక్కడికి వచ్చారు. దీంతోపాటు జడ్చర్ల సబ్ డివిజన్ ఏడిఈగా చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టారు. వీరితోపాటు డివిజన్ కార్యాలయం టెక్నికల్ ఏఈఈ గా శ్యాంసుందర్ , మిడ్జిల్ మండలం ఏ ఏ ఈ గా నరేందర్ గౌడ్, మూసపేట మండలం ఏఈగా కిరణ్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు.

## వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**బెల్లంపల్లి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వేరే వార్డులలో సిసి రోడ్లు,సిసి డ్రైన్ నిర్మాణ పనులను బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు11వ వార్డులోని గొంతెమ్మ గుట్ట నుండి పోచమ్మ చెరువు వరకు 5లక్షల ప్రభుత్వ నిధులతో సిసి రోడ్డు పనులు,అదేవిధంగా 10,28 వార్డులలో 3లక్షల రూపాయల నిధులతో సిసి డ్రెయిన్ నిర్మాణం పనులు,20వ వార్డులో 3లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే నేతృత్వంలో మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తయారు చేయడానికి ఆయన దశలవారీగా ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ కె శ్రీనివాసరావు,ఎఈఈ సందీప్,టిఓ ఆశ్రిత్,స్థానిక ఆయా వార్డుల కౌన్సిలర్లు చంద్ర శేఖర్,రమేష్,సరిత శ్రీనివాస్,సీనియర్ నాయకులు నెలికంటి శ్రీధర్,ఎన్ రమేష్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస ముగింపు ప్రార్ధనలకు ఏర్పాట్లు పూర్తి




**బెల్లంపల్లి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని సోమన్నగూడెం కల్వరి చర్చి ఆధ్వర్యంలో 50రోజుల ఉపవాస ముగింపు ప్రార్ధనలకు చర్చి నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు.గురువారం సాయంత్రం ఫాస్టర్ ప్రవీణ్,సిస్టర్ షారోన్ ల ఆధ్వర్యంలో జరగబోయే ఈ ప్రార్ధనలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా,మహారాష్ట్ర, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు ఒక లక్ష మంది భక్తులు,పాస్టర్లు హాజరుకానున్నారు.ఈ సందర్భంగా భక్తులకు నిర్వాహకులు ఉచిత వసతి,బోజన సౌకర్యాలు కల్పించారు.దీక్షల ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,ప్రమాదాలు జరగకుండా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ నేతృత్వంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాసిపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లు బారి బందోబస్తు ఏర్పాటు చేశారు.బుధవారం సిఐ,ఎస్ఐ,సిబ్బంది చర్చి సమీపంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

## వృత్తి విద్య విద్యార్ధులకు ఇంటర్న్‌షిఫ్ కార్యక్రమం



**కారేపల్లి అక్టోబర్ 16నినాదం న్యూస్ :** కారేపల్లి మోడల్ స్కూల్‌లోని వృత్తి విద్య విద్యార్థులకు ఇంటర్న్ షిఫ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్ తెలిపారు. 9వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు వృత్తివిద్య కోర్సులను అందిస్తున్నామన్నారు. మీడియా అండ్ ఎంటర్ ట్రైన్‌మెంట్, అగ్రీకల్చర్ విభాగాలలో 10 రోజుల పాటు శిక్షణ జరిపామన్నారు. మోడల్ స్కూల్ వృత్తి విద్యా విద్యార్థులకు కారేపల్లిలోని శ్రీ బాలాజీ అగ్రిమాల్, ఎస్వీ ఫోటో అండ్ వీడియో స్టూడియోలో శిక్షణ ఇచ్చామన్నారు. వృత్తి విద్యా శిక్షణా భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వృత్తి విద్యా కోఆర్డినేటర్ సురేంద్ర, ఉపాధ్యాయులు సుధాకర్, నిషాజుబిన్, శిక్షకులు ఎస్‌కె.బాబా, అజ్మీర నరేన్‌లు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ



**అల్వాల్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** బిజెపి సీనియర్ నాయకుడు తూప్రాన్ లక్ష్మణ్ నూతన గృహప్రవేశమునకు పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, ఆయనకు లక్ష్మణ్ కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాణిక్య రెడ్డి, శేఖర్, వెంకటేష్, నిమ్మ కృష్ణారెడ్డి, అజయ్ రెడ్డి, శ్రీనివాస్, వినయ్ కుమార్, పరవకుశ మాధవ్, రామ్ సింగ్, మహిళా నాయకులు మోయి సుజాత, కర్ణ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంరెడ్డి నగర్లో కార్పొరేటర్ పాదయాత్ర



**అల్వాల్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డిఅల్వాల్ డివిజన్ ముత్యం రెడ్డి నగర్ లో పర్యటించిన సమస్యలు అడిగి తెలుసుకున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసుల పిలుపుమేరకు బుధవారం అధికారులతో కలిసి ముత్యం రెడ్డినగర్ పాదయాత్ర చేస్తూ కాలనీ వాసులతో సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా పార్కులో పిచ్చి మొక్కలు పెరగడంతో పాముల బెడద తో భయభ్రాంతులకు గురవుతూ పార్క్ మొక్కలు పెరగడంతో నిరుపయోగంగా మారింది. హార్టికల్చర్ అధికారిని ప్రవీణకు కాల నీ వాసులతో కలసి వినతి పత్రం సమర్పించారు. చిన్నపాటి చెట్లను తీసివేసి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా శుభ్రం చేయాలని కోరారు.కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయుట, కుక్కల బెడద నుండి కాపాడాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించారు. అధికారుల దృష్టికి తెచ్చి సమస్య పరిష్కరిస్తానని కాలనీవాసులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్ గౌడ్, యాదగిరి గౌడ్, శరన్ గిరి, జావిద్ కాలనీవాసులు ఎస్ ఎన్ అంతోని, రాజేష్ కుమార్, రామకృష్ణ, సాయికిరణ్ ,ప్రవీణ్ కుమార్ , రమణ చారి, రేఖాదేవి, అను ,సునీత ఎస్ఎఫ్ఏ పాల్గొన్నారు.

## మహాలక్ష్మి, గృహజ్యోతికై ప్రజాపాలనలో సంప్రదించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** మహాలక్ష్మి, గృహజ్యోతి కొరకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందని లబ్ధిదారులు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.పేద ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కొరకు గృహజ్యోతి పథకాలకు ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకొని ఇంకా మంజూరు కానివారు, లబ్ధి పొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలక్టర్ సూచించారు. మహాలక్ష్మి కొరకు గ్యాస్ పాస్ పుస్తకం, గృహజ్యోతీ కొరకు విద్యుత్ బిల్లు తీసుకువెళ్ళి ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. అన్ని మండల అభివృద్ధి కార్యాలయాల్లో, అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో, కలక్టరేట్ లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందని తెలియజేశారు . ఇందుకు సంబంధించిన మార్గనిర్దేశాలను కలెక్టర్ పౌర సరఫరాల శాఖ అధికారులకు ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మహాలక్ష్మి, గృహజ్యోతీ పథకం వర్తింపజేయాలని అధికారులను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి.టి లు పాల్గొన్నారు.

## శాస్త్ర, సాంకేతిక రంగం అభివృద్ధికి ప్రోత్సాహకాలు అందిస్తాం

- రాష్ట్ర మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్, అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** శాస్త్రా సాంకేతిక రంగలలో అభివృద్ధికి అవసరమైన, అన్ని విధాలా ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. బీహెచ్ఈఎల్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంచార సైన్స్ ల్యాబ్ బస్సు ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తో పాటు ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాస్త్రా, సాంకేతిక రంగలలో అభివృద్ధి చెందుతున్న వేల మంది మరింత అభివృద్ధి కోసం అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. రోజురోజుకు ఆధునిక అభివృద్ధి,వెలుగులోకి వస్తున్న టెక్నాలజీని విద్యార్థులు సరైన విధంగా అందుకొని ఉపయోగించుకోవాలన్నారు. సంచార సైన్స్ ల్యాబ్ విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే కోవలక్ష్మీ మాట్లాడుతూ జిల్లాకు రెగ్యులర్ విద్యాధికారిని నియమించాలని, విద్యార్థులకు అల్పాహార పథకాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు కగా ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకుంటానని, జిల్లాకు పూర్తిస్థాయి విద్యాధికారి నియామకం వెంటనే చేపడతామని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గోదాల శ్రీనివాస్ రెడ్డి పాడె మోసిన ఎమ్మెల్యే విజ్జన్న



**సుల్తానాబాద్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (ఎలిగేడు మాజీ కే.డి.సి సింగిల్ విండో చైర్మన్,)గోదాల శ్రీ నివాస్ మం గళవారం రోడ్డు ప్రమాదంలో మర ణించారు.వారి మరణ వార్త తెలుసుకొని బుధ వారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడుమండలం,బుర హన్మియపేట గ్రామంలోని వారి నివాసానికి చే రుకొని స్వర్గీయ గోదాల శ్రీనివాస్ రె డ్డి భౌతిక కాయానికి పూలమాల వేసినివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి ప రామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపా న్ని తెలిపి, తదుపరి శ్రీనివాస్ రెడ్డి పాడెను మో స్తూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు తదితరు లు పాల్గొన్నారు.

## కొలన్ సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతులు



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని శంకర్ నగర్10 వార్డ్ లో గత 10 సంవత్సరాలుగా వర్షాకాలంలో డ్రైనేజీ నీరు పొంగుతూ అపార్ట్మెంట్లలోకి చేరుతున్నాయి. మురుగునీరు అపార్ట్మెంటులోకి చేరడంతో అక్కడ నివసించేవారు తీవ్ర అనారోగ్యాలు గురవుతున్నారు. కాలనీ వాసులు మురుగునీటి సమస్యలు పరిష్కరించాలని ప్రయోజనం లేకపోయింది.గత వారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు. కొలను హనుమంత రెడ్డి వెంటనే స్పందించి దుండిగల్ మున్సిపాలిటీ కమీషనర్ తో చర్చించి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి సూచించారు. కొలను హనుమంత రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి నూతన డ్రైనేజీ లైన్ వేయడంతో కాలనీవాసులంతా కొలను హనుమంత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం




**బెల్లంపల్లి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శాంభవి ఐ విజన్ సెంటర్ ఆవరణంలో బుధవారం ఉచిత మెగా కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 60మందికి కంటి పరీక్షలు నిర్వహించగా10మందికి శుక్లాలను గుర్తించి,ఇద్దరి కళ్ళలో(టెరిజియం)దుర్మాంసం గుర్తించి వారిలో 7గురిని శరత్ మాక్సివిజన్ కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్న వారిని హనుమకొండలోని శరత్ మాక్సి విజన్ ఐ ఆసుపత్రి,ముగ్గురికి ల్లయన్స్ బెల్లంపల్లి కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్ కోసం,7గురిని ఆపరేషన్ నిమిత్తం ప్రత్యేక వాహనంలో హనుమకొండ శరత్ మాక్సివిజన్ ఆసుపత్రికి ఎలాంటి రవాణా ఖర్చులు లేకుండా తరలించామని కంటి పరీక్షా నిపుణులు,క్లబ్ అధ్యక్షులు కొంకటి అంజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ పెద్ది రాజేందర్,లయన్ నల్మాసు సంతోష్,శరత్ మాక్సిజన్ కంటి పరీక్ష నిపుణులు రఘు,సిబ్బంది,శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు గుడుంబా విక్రేతలు అరెస్ట్



**సుల్తానాబాద్, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్):** గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఎ క్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్,ఎస్సైకె ఎస్ ఎస్ ఎన్ రాజు,లు తెలిపారు. మండల కేంద్రంలోని మార్కం డేయ కాలనీకి చెందిన బండారి స్వాతి, వడ్డెర కాలనీ శాంతిన గర్ కు చెందిన కోట స్వ రూప, గతంలో గుడుంబా విక్రయించగా అదుపు లోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో మరోసారి గుడుం బా విక్రయించమని ఒప్పుకొని వచ్చి మళ్లీ గు దుంబా విక్రయించడంతో బుధవారం ఇరువురిని అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు హా జరుపరచగా విక్రయ దారులు ఇరువురిని మం దలించి గతంలో చేసిన తప్పిదం మళ్లీ చేయ డంతో వారిని రిమాండ్ తరలించాలని ఆదేశం చడంతో ఎస్సై రాజు, కరీంనగర్ జైలుకు తరలిం చినట్లు తెలిపారు.

## హత్య కేసులో 16 మందికి జీవిత ఖైదు

**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్ ) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నందు ఒక వ్యక్తి హత్యకు కారణమైన 16 మందికి జీవిత ఖైదు, 1,49,000 రూపాయల జరిమానా, విధిస్తూ ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి గౌరవ ఎం.వి రమేష్ గారు బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ డి వీ శ్రీనివాస్ రావు తెలిపారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం సింగల్ గూడ గ్రామానికి చెందిన అజ్మీర రమేష్ హత్య కేసు వివరాలు... ఫిర్యాదుదారు అజ్మీర రేణుక భర్త రమేష్. తేదీ 19/08/2020 న అజ్మీర రమేష్ యొక్క సోదరి అయిన రాజేశ్వరి తన ఇంటికి తాను తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో జర్పుల సురేష్ (సింగల్ గూడ గ్రామం) అను వ్యక్తి రాజేశ్వరిపై అసభ్యంగా ప్రవర్తించడంతో భయభ్రాంతులకు గురై కేకలు వేయగా, అజ్మీర రమేష్ మరియు అతని కుమారుడు లోకేష్ బయటకు రాగా, జర్పుల సురేష్ వారిని చూసి పారిపోయాడు. ఇతర పనుల నుండి అజ్మీర రమేష్ తన ఇంటికి తాను తిరిగి వస్తున్న క్రమంలో జర్పుల సురేష్ మరియు ఇతర 15 మంది తమతో వెంట తెచ్చుకున్న గొడ్డలితో రమేష్ ను తలనుదిటిపై నరకగా మిగిలిన వారు రాజేశ్వరి మరియు రేణుకలను కర్రలతో రాళ్లతో దాడి చేసి గాయాల పాలు చేశారు. తీవ్రంగా గాయ పడ్డ రమేష్ ను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యంలో చనిపోయారు. ఈ సంఘటనపై అప్పటి మొదటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డి .రమేష్ (రెబ్బెన ఎస్సై), కేసు నమోదు చేసి ఏ 1 జర్పుల సురేష్, ఏ 2 జర్పుల సత్యవతి, ఏ 3 అజ్మీర వసంత్ రావు, ఏ 4 జర్పుల తిక్య నాయక్, ఏ6 జర్పుల హరీష్ , ఏ7 అజ్మీరా అరవింద్ , ఏ8 అజ్మీరా నవీన్ , ఏ9 అజ్మీరా ప్రవీణ్, ఏ10 అజ్మీర సంతోష్, ఏ11 అజ్మీర ప్రవీణ్ కుమార్,ఏ12 జర్పుల లక్ష్మి ,ఏ13 జర్పుల రజిత ,ఏ14 జర్పుల తుకారం,ఏ15 జర్పుల రవి, ఏ16 జర్పుల రాజు, ఏ17 జర్పుల బిఖ్యానాయక్ లను రిమాండ్ కు తరలించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఆసిఫాబాద్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ, ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ ఉమేశ్వర్ లు కోర్టులో 16 మంది నిందితులను ప్రవేశపెట్టగా ,ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జగన్ మోహన్ రావు వాదించారు . కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయ మూర్తి జి .వి రమేష్ నేరం రుజువు కావడంతో నిందితులకు జీవిత కాలం జైలు శిక్ష తో పాటు 1,49,000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని ఎస్పీ గారు తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచిం చారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పి పి జగన్ మోహన్ రావు, ఆసిఫాబాద్ డి.ఎస్.పి కరుణాకర్, రెబ్బన సీఐ చిట్టిబాబు, రెబ్బన ఎస్ఐ చంద్ర శేఖర్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ ,కానిస్టేబుల్ ఉమేష్వర్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు...

### ఎంపీడీఓ విచారణ..

**మంథని అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఎంపిడీఓ బైరి కిరణ్ విచారణ చేపట్టారు. బుధవారం ఖమ్మంపల్లి బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఎ.మనోజ్ కుమార్ అక్రమాలకు పాల్పడుతూ విధుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నాడని అదే గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఇటీవల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంథని ఆర్టీఓ ఆదేశాలతో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో పలు వివరాలను సేకరించి, ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపిడీఓ తెలిపారు.

## విదేశీ విద్యానిధి పథకం కై దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 16 నినాదం న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరానికి గాను విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కొరకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యానిధి పథకం ఉపకార వేతనాల కొరకు ఆన్లైన్లో ఈ-పాస్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 29వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని, ఇతర వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని, జిల్లాకు చెందిన అర్హత గల షెడ్యూల్డ్ కులముల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### మీ సేవా ఆపరేటర్ల సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్



**కోదాడ, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** మీ సేవా ఆపరేట ర్లు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా కోదాడ పట్టణానికి చెందిన ప్రవీణ్ మీ సేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ ఎన్నికయ్యారు. బుధవారం హైదారాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. ప్రవీణ్ గత 12 సంవత్సరాలుగా కోదాడ లో మీసేవ కేంద్రాన్ని నిర్వహిస్తున్నా డు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ మీ సేవ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మీసేవ ఆపరేటర్లు సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ప్రవీణ్ ఎన్నిక కావడం పట్ల సూర్యాపేట జిల్లాకు చెందిన పలువురు మీ సేవ ఆపరేటర్లు తమ హర్షం వ్యక్తం చేశారు. ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు.

# నగర పాలక సంస్థలో అవినీతిపై విచారణ జరపాలి

- మెండి శ్రీలత మార్శల్ 44డివిజన్ కార్పొరేటర్



**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కార్పొరేషన్ కార్యాలయంలోని వివిధ విభాగాల్లో జరుగుతున్న అవినీతిపై చర్యలు చేపట్టాలని కోరిన 44డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత మార్శల్ కోరారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కలసి పిర్యాదు చేసిన కార్పొరేటర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్ నగరపాలక సంస్థలో వేల కోట్ల స్మార్ట్ సిటీ నిధులు, వందల కోట్ల సీఎం అష్యూరెన్స్ నిధులు, పట్టణ ప్రగతి నిధులు, ప్రజల పన్నులు ద్వారా జమయ్యే సాధారణ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులన్నీ కమీషన్ల పనులుగా మారాయి. కరీంనగర్లోని 60 డివిజన్లను ఏ-కేటగిరీ, బి-కేటగిరీగా విభజించి ఏ-కేటగిరీ డివిజన్లను మాత్రమే అభివృద్ధి చేశారు. ఇక ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లను బి-కేటగిరీ కింద చేర్చి వాటిని విస్మరించారు. ఎస్సీ, ఎస్టీ డివిజన్లలో 15 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారుల స్వార్థం కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు.స్మార్ట్ సిటీ పనులు ప్రారంభమైన నాటి నుంచి నిబంధనలకు విరుద్ధంగా కేవలం కమీషన్ల కోసమే పనులు చేసి జేబులు నింపుకున్నారు. ముఖ్యంగా 44వ డివిజన్ లోని శ్రీదేవి ఆసుపత్రి నుండి సాయినగర్ మీదుగా వెళ్లే పెద్ద డ్రెయినేజీ శిథిలావస్థలో ఉండగా, డ్రెయినేజీ నిర్మాణానికి వర్క్ ఆర్డర్ ఇచ్చి పనులు చేపట్టకుండా టెండర్ రద్దు చేసి అక్కడ కేవలం సీసీ రోడ్డు మాత్రమే వేశారు. దానితో ఆ డివిజన్ మధ్య నుంచి వెళ్లే పెద్ద డ్రెయినేజీ కూలిపోయి గత నాలుగేళ్లుగా వర్షాకాలంలో ఇండ్లలోకి మురుగు నీరు చేరి ప్రజలు తీవ్ర అవస్థలు పడే పరిస్థితి నెలకొంది. స్మార్ట్ సిటీ పనుల్లో కేవలం పైపై మెరుగులకే ప్రాధాన్యమిస్తూ స్లమ్, లోతట్టు ప్రాంతాలను విస్మరించారు.స్మార్ట్సిటీ అభివృద్ధి పనుల్లో బాగంగా కిసాన్నగర్ సమీకృత మార్కెట్కు సంబంధించిన మేజర్మెంట్ బుక్ ఎంబీ గత ఏడాది కాలంగా అధికారులు మాయం చేశారు. రాక్ కటింగ్ పేరుతో రూ? 80 లక్షలు బిల్లులు డ్రా చేసుకున్న విషయంలో అధికారులపై చర్యలు తీసుకోవాలని యేడాది కాలంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ,పలు మార్లు కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలోనూ అధికారులను నిలదీసినప్పటికీ సమాదానం రాలేదు. చివరకు కాంట్రాక్టరే ఎంబీ బుక్ కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా కార్పొరేషన్ కార్యాలయంలోని టౌన్ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల్లో అవినీతి పేరుకుపోయింది. ప్రతి పనికి ఒక రేటు పెట్టి వసూలు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వని వారిని సంవత్సరాల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు.

## నన్ను ఆశీర్వదించి గెలిపించండి

- పది తరాలు గుర్తుండి పోయేలా అభివృద్ధి చేస్తా
- సొంత మేనిఫెస్టో విడుదల చేసిన యువనేత ప్రశాంత్ పటేల్
- లస్మక్క పల్లె గ్రామ అభివృద్ధే నా లక్ష్యం
- రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటుతానని మద్దుల ప్రశాంత్ ధీమా



**జమ్మికుంట, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో 'స్థానిక' ఎన్నికలకు సర్కారు కసరత్తు చేస్తోంది. దీంతో ఆశావహులు ఎలక్షన్స్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహణకు సంబంధించిన నోటిఫికేషన్ రిలీజ్ చేయలేదు. కానీ, త్వరలో విడుదల చేయబోతున్నదనే అంచనాతో ఆశావహులు ముందే బరిలో నిలిచి గెలిచే ప్రయత్నాలు చేస్తున్నారు. పవర్లోకి వస్తే తామేం చేస్తామో ముందే చెప్పేస్తున్నారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన యువనేత ప్రశాంత్ పటేల్ మద్దుల సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. తనను ఒకసారి ఆశీర్వదిస్తే..పది తరాలు గుర్తుండిపోయే విధంగా అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో ఆడపిల్ల పెండ్లి భారం కాకూడదనే ఉద్దేశంతోనే ఆడబిడ్డ పెండ్లికి కానుకగా రూ.2,016, గ్రామ ప్రజలందరికీ ఉచిత తాగునీరు, నిరుద్యోగ ఆడపడుచులకు టైలరింగ్ లో శిక్షణ ఇప్పించుట, గ్రామంలో డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, వీధిలైట్ల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి నెలా హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఏటా వినాయక మండపాల్లో అన్న ప్రసాదం సొంత ఖర్చుతో ఏర్పాటు, మహిళా సంఘాల భవనాల ఏర్పాటుకు కృషి, అర్హులైన వారికి పింఛన్ వచ్చేలా కృషి, మూతపడిన స్కూల్ రీ ఓపెనింగ్, గ్రామస్తులెవరైనా చనిపోతే అంతిమ సంస్కారాల కోసం రూ.2 వేల ఆర్థిక సాయం వంటి హామీలతో ఎన్నికల మేనిఫెస్టోను ప్రశాంత్ పటేల్ విడుదల చేశారు. లస్మక్కపల్లి గ్రామంలో ఇప్పటికే పలు సామాజిక కార్యక్రమాలను ప్రశాంత్ చేపట్టారు. గ్రామానికి వచ్చే దారిలో అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపుతో పాటు రోడ్డు మార్గంలో సొంత నిధులతో మొరం పోయించడం, సీజనల్ డిసీజెస్ నేపథ్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు వంటివి చేసిన మద్దుల ప్రశాంత్ పటేల్.. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే, కనీసంగా నోటిఫికేషన్ రాకముందే యువనేత ప్రశాంత్ పటేల్ సొంత మేనిఫెస్టో విడుదల చేయడం గ్రామంతో పాటు మండల, నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఎన్నికలకు సంసిద్ధమవుతున్న క్రమంలో అందరికంటే ముందు వరుసలో నిలిచేందుకు యువలీడర్ ప్రశాంత్ ఇలా చేసి ఉంటారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఓపెన్ జిమ్ను ప్రారంభించిన పురుమల్ల



**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ రూరల్ మండలం, జూబ్లీనగర్ గ్రామంలో ఎస్డిఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ మరియు హైమాస్ లైట్ ను ప్రారంభించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసి శ్రీనన్న మరిన్ని అభివద్ధి పథకాలు చేపట్టాలని కోరారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లాకు బదిలీపై వచ్చిన డిస్టిక్ రిజిస్టర్ ఆడిట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థిత ప్రజ్ఞ ని టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో గల రిజిస్ట్రేషన్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చము ఇచ్చి శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులందరూ కాంట్రిబ్యూటీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరడం జరిగింది కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావుటీజీ ఓ నాయకులు మడిపెల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు రాగి శ్రీనివాస్ అర్బన్. అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్ రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి నేరెళ్ల కిషన్ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ నగేష్ గౌడ్ జలాలుద్దీన్ అక్బర్ లవ కుమార్ కరుణాకర్ రాజశేఖర్ మన్మీత్ సింగ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్పై చర్యలు తీసుకోవాలి

- నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్



**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్ ) :** కమీషనర్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హైద్రాబాద్ కు డ్యూపూటి మేయర్ చల్ల స్వరూప రాణి హరి శంకర్ పిర్యాదు చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ,కరీంనగర్ నగరంలో సీఎం అసురెన్స్ క్రింద పనులు అసంపూర్తిగా చేసి వదిలేసిన ఎస్ ఆర్ ఆర్ సి కాంట్రాక్టర్పై క్రిమినల్ చర్యలు తీసుకొని అతడిని బ్లాక్ లిస్టో పెట్టాలని కోరుతూ,మా మనవి ఏమనగా కరీంనగర్లో మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో టెండర్ విలువ 143 కోట్లు, కాంట్రాక్టు విలువ 103 కోట్ల రూపాయలతో సీఎం అసురెన్స్ క్రింద ఎస్ఆర్ఆర్సి సంస్థకు టెండర్ రాగా జనవరి వరకు వారు కేవలం 40 శాతం వరకు పనులు చేసి నగరంలో 40 డివిజన్లలో ఇంకా 56 చోట్ల లో డ్రైన్ల సిసి రోడ్ల కోసం గుంతలు తవ్వి వదిలేయడం జరిగింది. దీంతో నగర వ్యాప్తంగా రహదారుల్లో ప్రమాదాలు జరిగి ప్రజలకు ఇబ్బందులు అవడమే కాకుండా కొంతమంది కాళ్ళు చేతులు విరగడం జరిగింది. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గుంతలలో నీరు నిండి ప్రజలకు ఆయా ప్రాంతాల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్గున్యా వంటి వ్యాధులు ప్రభలుతున్నాయి. పనుల జాప్యంపై ఇప్పటికే మునిసిపల్ కార్పోరేషన్ నుండి నోటీసులు ఇచ్చినా ఎలాంటి స్పందన రాలేదు. ఇప్పటి వరకు చేసిన పనులలో కూడా చాలా వరకు నాణ్యత లోపంతో పాటు అవకతవకలు జరిగాయి. అదేవిధంగా చేయని పనులకు కూడా చేసినట్లుగా చేసిన పనుల కంటే ఎక్కువగా చేసినట్లు బిల్లులు రికార్డు చేసుకొని నిధులు తీసుకున్నట్లు నా దృష్టికి వచ్చినది.సదరు కాంట్రాక్టర్ పనులపై విచారణ జరిపించిన తర్వాతనే అతని పాత బిల్లులు చెల్లించాలి. అలాగే నష్టపోయిన వారికి పరిహారాన్ని ఇప్పించి అతనిపై క్రిమినల్ చర్యలు తీసుకొని కాంట్రాక్టు రద్దు చేయడమే కాకుండా బ్లాక్లో పెట్టాలని కోరుతున్నాం. అసంపూర్తిగా పనులు చేసి వదిలేసిన వాటని వెంటనే పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని డ్యూపూటి మేయర్ చల్ల హరి శంకర్, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు కోరారు.

# ప్రైవేట్ డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసన ర్యాలీ

- మద్దతు తెలిపిన ప్రైవేట్ జూనియర్ కళాశాలలు
- ఫీజు రీయింబర్స్మెంట్ రాక అవస్థలు
- ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా స్పందన కరువు




**జమ్మికుంట, అక్టోబర్ 16( నినాదం న్యూస్) :** తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు రీయింబర్స్మెంట్ రాక ఫీజులు తాము చెల్లించలేక గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నామని 3 సంవత్సరాల నుండి చెల్లించని ఫిజు రీయింబర్స్మెంట్ వెంటనే ప్రభుత్వం విడుదల చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులను అండగా ఉండాలని కోరారు...తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ 3వ రోజు కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులు చేస్తున్న నిరసన ర్యాలీకి మద్దతుగా స్థానిక స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు, కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు,విస్డమ్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా చుట్టూ మానవహారంగా నిలిచి పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు...ఈ సందర్భంగా చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్, విస్ డమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతోమంది గ్రామీణ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తున్నారని, కానీ గత 3సంవత్సరాలు గా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్లు సకాలంలో చెల్లించక జమ్మికుంట పట్టణంలో 5ప్రవేట్ డిగ్రీ కళాశాలలకు 2 డిగ్రీ కళాశాలలు మాత్రమే నిర్వహిస్తున్నారని, 10 ప్రైవేటు జూనియర్ కళాశాలలో కేవలం 3 జూనియర్ కళాశాలలు మాత్రమే కొనసాగుతున్నాయని భవిష్యత్తులో కూడా ఇలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ గనుక సకాలంలో చెల్లించినట్లయితే జమ్మికుంట పట్టణంలో ఏ ప్రైవేట్ కళాశాలలు కొనసాగయని ఆవేదన వ్యక్తం చేశారు..తెలంగాణ లో చాలా వరకు డిగ్రీ పిజి కళాశాలలు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్ పైన మాత్రమే కళాశాలల నిర్వహణ, విద్యాబోధన జరుగుతుందని కానీ గత మూడు సంవత్సరాలుగా కళాశాలలకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లించకపోవడం వలన ప్రైవేటు కళాశాల భవనాల అద్దె కట్టలేక,అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక,ఇతర ఖర్చులు చెల్లించడానికి డబ్బులు లేక కళాశాలలు మూతపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల కు కావలసిన ఉచిత విద్య పై దృష్టి సారించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్రవంతి జూనియర్ కళాశాల డైరెక్టర్ కొండ విజయ్, కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవిబాబు,చాణక్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ శివ,అధ్యాపకులు సునీత రెడ్డి,మంజూష, శ్రావణి, దేవేందర్, సమ్మయ్య, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిస్డ్ కాల్ ఇవ్వండి సభ్యత్వం పొందండి

- పట్టభద్రుల సౌకర్యార్థం మొబైల్ నంబర్ 9240021300
- మిస్డ్ కాల్ క్యాంపెయిన్ పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** పట్టభద్రుల ఓటరు నమోదు సులభతరం చేసేందుకు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఒక మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం కరీంనగర్ అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో పట్టబద్రుల సభ్యత్వ నమోదు కోసం లిమిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల సభ్యత్వ నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వెల్లడించారు. తాము కేటాయించిన 9240021300 నంబర్ కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటర్ నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు. ఓటర్ నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. గతంలో 1,లక్ష 97 వేల పట్టబధ్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు కాబడ్డారని ఇప్పుడు 4లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని వెల్లడించారు.ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు నిధుల విడుదలకు సహకరిస్తా రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాల ఫీజు రియంబర్స్ మెంటు నిధులు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని .. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం సమన్వయం పాటించాలని కోరారు. గత నెల రోజులుగా ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ ,నిజామాబాద్ మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఓటర్ నమోదు అవగాహన కోసం పర్యటించానని చాలామంది ఉద్యోగులు ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ ల మంజూరు కి కృషి చేస్తానని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత కోసం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాలలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తాను ఎమ్మెల్సీగా ఏ పార్టీ నుండి పోటీ చేస్తారు అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ,ప్రస్తుతం తాను సభ్యత్వ నమోదు పై దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు. ఓ ప్రధాన పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు. పార్టీ టికెట్ రానట్లయితే స్వాతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా సిద్ధమైనట్టు వెల్లడించారు.

## జన హృదయనేతకు జన్మదిన వేడుకలు

- శివాలయంలో అన్నదానం నిర్వహించిన పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్) :** జమ్మికుంట మాజీ సర్పంచ్, కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పొనగంటి మల్లయ్య అభిమానులు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ అనేక పొందిన పొనగంటి మల్లయ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకుంటూ ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మల్లయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బొంగోని వీరన్న, దిడ్డి రాము, పొనగంటి సారంగం, కాంగ్రెస్ నాయకులు, పొనగంటి సురేష్ (జెమిని) దేశిని సదానందం, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పుట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక




**కరీంనగర్, అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** యస్.జి.యఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక క్రీడలు విద్యార్థులకు తప్పనిసరియని అందులో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా పొందవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్కు చెందినటువంటి విద్యార్థులు యస్.జి.యఫ్ రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు వివిధ క్రీడలపట్ల ఆసక్తిని పెంచాలని వారికి కావాల్సిన వనరులను కల్పించడంద్వారా ఉజ్వలమైన భవిష్యతు పునాది వేసిన వారవుతారని చెప్పారు. పలు రకాల క్రీడలను నిర్వహించడమే కాకుండా వాటిని సరైన రీతిలో విద్యార్థులకు తెలియజేయాలని కోరారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే వివిధ క్రీడల పోటీల గురించి తెలియ జేయాలని కోరారు.ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లాలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు చెందినటువంటి యస్. అశ్వత్, 10వ తరగతి మరియు ఖాజా మోహినుద్దీన్ అహ్మద్, 10వ తరగతి, కె. రిషి, 8వ తరగతి బాలుర అండర్ 17 విభాగంలో మరియు అండర్ 17 బాలికల విభాగంలో సహస్ర, 9వ తరగతి, అనన్య 9వ తరగతి లు విశేష ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఆఫీసర్గా ఎంపికైన గన్ను సింధూజ

- రాష్ట్ర వ్యాప్తంగా 148 పోస్టులలో ఓపెన్ కేటగిరీలో ఎంపిక
- ఓపెన్ కేటగిరి లో స్టేట్ 31వ ర్యాంక్
- ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామకం
- డీఎస్సీ అగ్రికల్చర్లో యూనివర్సిటీ మొదటి ర్యాంక్
- తండ్రి ఆశయసాధన కోసమే ఉద్యోగం సాధించాను : సింధూజ
- సింధూజని అభినందించిన గ్రామస్తులు



**జమ్మికుంట అక్టోబర్16 ( నినాదం న్యూస్) :** తెలంగాణ వ్యవసాయ, సహకార శాఖలో 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి టీఎస్పీఎస్సీ ఉద్యోగ ఎంపిక పరీక్ష నిర్వహించగా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన గన్ను సింధూజ ఓపెన్ కేటగిరి లో 31 ర్యాంకు సాధించి వ్యవసాయ అధికారిగా ఎంపికై బుధవారం ధర్మపురి మండల వ్యవసాయ అధికారిగా నియామక పత్రం పొంది జిల్లా వ్యవసాయ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు..సిరిసేడు కి చెందిన గన్ను శ్యామ్ సుందర్ - అరుణ ల కుమార్తె గన్ను సింధూజ మొదటి నుండి చదువులో ముందుండేది.. బి ఎస్ అగ్రికల్చర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీలో 2021 లో చదివి యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించింది.. 2023 మే నెలలో టీఎస్పీఎస్సీ నిర్వహించిన పోటీ పరీక్షలో హాజరు కాగా 2024 జూన్ లో వచ్చిన ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో ఓపెన్ కేటగిరిలో 31 ర్యాంకు సాధించి ఉద్యోగం కైవసం చేసుకుంది.....వైశ్య కుటుంబానికి చెందిన తండ్రి గన్ను శ్యామ్ సుందర్ ఫర్టిలైజర్ షాప్ ద్వారా ఎంతో మంది రైతులకు సేవలను అందిస్తూ రైతులు పడే కష్టాన్ని స్వయంగా చూసి తన కూతురు సింధూజ ను ఎట్లయినా వ్యవసాయ అధికారిగా చేసి రైతులకు సేవలందించాలనే దృక్పథంతో సింధూజ ను బిఎస్సి అగ్రికల్చర్ చదివించి పోటీ పరీక్షలకు తానే స్వయంగా తీసుకెళ్తూ ప్రిపేర్ చేపించేవాడు.. రెండు సంవత్సరాల క్రితం కూతురు సింధూజ ను పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఉదయం హన్మకొండ సెంటర్ కి తీసుకెళ్తుండగా గూడూరు అంబాల గ్రామల మధ్య బస్సు యాక్సిడెంట్ లో తండ్రి తన కాళ్ళ ముందే మృతి చెందాగా గుండె నిబ్బరం చేసుకొని సింధుజ తన తండ్రి ఆశయాలను నిలబెట్టాలనేటువంటి సంకల్పంతో తను ఎలాగైనా అగ్రికల్చర్ ఆఫీసర్ కావాలనేటువంటి లక్ష్యం తో నేడు వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించి తండ్రి ఆశయాలను నిలబెట్టింది..ఈ సందర్భంగా సింధుజ మాట్లాడుతూ భవిష్యత్తులో రైతులకు సేవలు అదించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.. సిరిసేడు గ్రామంలో మొట్టమొదటిసారి వ్యవసాయ శాఖలో ఉద్యోగం సాధించిన సింధుజను విద్యాభిమానులు, గ్రామస్తులు అభినందించారు..

## విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- తల్లిదండ్రుల కల సాకారం చేసే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలి
- డ్రగ్స్ పై అవగాహన కల్పించిన వీణవంక ఎస్సై తోట తిరుపతి



**జమ్మికుంట, అక్టోబర్ 16( నినాదం న్యూస్) :** చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై తోట తిరుపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఘన్ముక్ల మోడల్ స్కూల్లో ఎస్సై తోట తిరుపతి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ టెన్త్ క్లాస్ విద్యార్థులకు డ్రగ్స్ పై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై తోట తిరుపతి మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రుల కల సహకారం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందుకు అనుగుణంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలామంది గంజాయి,డ్రగ్స్ వినియోగించడం వల్ల దానికి బానిసై చెడు అలవాట్లకు లోనై ఏం చేస్తారో తెలియని పరిస్థితులు ఉంటారని అన్నారు. అమ్మాయిలు రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా చెడుగా మాట్లాడిన బెదిరించిన వెంబడిపడిన వెంటనే డయల్ యువర్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని ఇస్తే సైబర్ నేరగాళ్లు మోసం చేస్తారని పేర్కొన్నారు. ఏలాంటి సమాచారం ఎవరికి ఇవ్వవద్దని గుర్తుతెలియని ఫోన్ కాల్ వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఊర్లలో ఎవరైనా గంజాయికి బానిసైనట్లు తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్, మోడల్ స్కూల్ స్టాఫ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూసూఫ్పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

- టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ



**జమ్మికుంట, అక్టోబర్ 16 ( నినాదం న్యూస్) :** జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల.యోహాన్, ఏబూసి. సంపత్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే యూసుఫ్ ను విడుదల చేసి అక్రమ కేసు తొలగించాలని లేనిపక్షంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# స్త్రీలకు గండం...
# అండాశయ క్యాన్సర్



***ఒవేరియన్ (అండాశయ) క్యాన్సర్ స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో మూడో స్థానంలో ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌ది మొదటి స్థానం కాగా రెండో స్థానంలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఆక్రమించాయి. ఇక అండాశయ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. పైగా ఇది చాపకింద నీరులా శరీరంలో ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి, దీన్ని నిశ్శబ్ద హంతకిగా పేర్కొంటారు. ఈ క్యాన్సర్ మొదటి, రెండో దశల్లో స్వల్ప లక్షణాలు ఉండటంతో రోగులు వాటిని పెద్దగా పట్టించుకోరు. 60 నుంచి 70 శాతం మంది వ్యాధి ముదిరిన తర్వాతనే వైద్యు లను ఆశ్రయిస్తుంటారు. దీంతో చాలామంది ఈ వ్యాధికి గురై తమ ఆరోగ్యాన్ని మరణం అంచులకు తీసుకెళ్తున్నారు. ఈ నేపథ్యంలో అండాశయ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలి...***

అండాశయాల్లో క్యాన్సర్ కణాలు అపరిమితంగా పెరిగిపోయి పక్కన ఉన్న కణజాలానికి, ఇతర భాగాలకు వ్యాపించడాన్ని అండాశయ క్యాన్సర్ అంటారు. అండాశయాలు స్త్రీలలో గర్భాశ యానికి రెండు వైపులా బాదం పప్పు పరిమాణంలో ఉంటాయి. ఇవి అండాల ఉత్పత్తితోపాటు ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ అనే హార్మోన్లను విడుదల చేస్తాయి. ఈ హార్మోన్లే స్త్రీలలో నెలసరికి దోహదపడతాయి. ఇవి సక్రమంగా విడుదలైనంత కాలం సంతాన లేమి, ఇతర గైనిక్ సమస్యలు దరిచేరవు. ఇక స్త్రీలకు ప్రమాదక రంగా పరిణమించే అండాశయ క్యాన్సర్ వంశ పారంపర్యంగా వచ్చే అవకాశం కూడా ఉంది. అయితే, ఇలా జరగడానికి కేవలం 5 నుంచి 10 శాతం అవకాశం మాత్రమే ఉంటుంది. మిగిలిన 90 శాతానికి కచ్చితమైన కారణాలను వివరించలేం. కుటుంబ నేపథ్యం ఉంటే రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్లకు ఒకే జన్యువు కారణమవుతుంది. దాన్ని బ్రాకా జన్యువుగా పిలుస్తారు. ఈ జన్యువు ఉన్నవారిలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అందుకని వంశంలో లేదా కుటుంబంలో ఎవరికైనా రొమ్ము క్యాన్సర్ గానీ, అండాశయ క్యాన్సర్ గానీ ఉంటే ఆ కుటుంబసభ్యులకు ఈ క్యాన్సర్లు వచ్చే అవకాశం 5 నుంచి 10శాతం వరకు ఉండొచ్చు. బ్రాకా జన్యువులో బ్రాకా-1, బ్రాకా-2 అని రెండు రకాలు ఉంటాయి. బ్రాకా-1: ఇది రొమ్ము, అండా శయానికి సంబంధించింది. ఇది ఉన్నవారిలో రొమ్ము, అండాశయ క్యాన్సర్లు వచ్చే అవకాశాలు అధికం. బ్రాకా-2: ఇది రొమ్ము, అండాశయంతోపాటు స్త్రీ, పురుషుల్లో పాంక్రియాటిక్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్లకు కారణం అవుతుంది. కాబట్టి, కుటుంబ నేపథ్యం ఉన్నవారికి బ్రాకా పరీక్ష చేయించడం ఉత్తమం. ఈ పరీక్షలో బ్రాకా పాజిటివ్ వస్తే క్యాన్సర్ ముప్పు తగ్గించే సర్జరీలను ముందస్తుగా చేసి, రెండు అండాశయాలను తొలగించడం జరుగుతుంది.

**అండాశయ క్యాన్సర్ మూడు రకాలు....**
అండాలు, స్త్రీ హార్మోన్లయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్‌లను ఉత్పత్తి చేసే అండాశయాలలో అపరిమితంగా పెరిగే కణాల ఆధారంగా అండాశయ క్యాన్సర్ మూడు రకాలు. **అవి:** 1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్: 90శాతం వరకు వయసు పైబడిన స్త్రీలలో వస్తుంది.


2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాల నుంచి పుడతాయి. యుక్త వయసు అమ్మాయిలలో ఈ క్యాన్సర్ తలెత్తుతుంది.

3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్: ఈ కణాలు అండాలలో హార్మోన్లు ఉత్పత్తి అయ్యే చోట తయారవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లు చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా విడుదలవుతూ ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో అండాశయ క్యాన్సర్ 3వ స్థానంలో ఉంది. పైన పేర్కొన్న 3 రకాలే కాకుండా ఇంకా ఉప రకాలు ఉంటాయి. స్త్రీలలో 50ఏళ్లు పైబడిన తర్వాత ఎక్కువగా కనిపించే అండాశయ క్యాన్సర్‌ను నిశ్శబ్ద హంతకిగా పేర్కొనవచ్చు. లక్షణాలు ఆలస్యంగా బయటపడతాయి కాబట్టి వ్యాధి ముదిరిన తర్వాతే రోగులు డాక్టర్లను సంప్రదిస్తుంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే%ొ% అండాశయాలు పొత్తికడుపులో చాలా లోపలికి ఉంటాయి. కాబట్టి లక్షణాలు చాలా ఆలస్యంగా వెలుగుచూస్తాయి. అంతేకాకుండా అజీర్తి, యూరినరీ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలను సాధారణ సమస్యలుగా భావించే అవకాశం ఉంటుంది. తొలిదశలో ఈ లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవడం వల్ల ఈ క్యాన్సర్‌ను గుర్తించడం అంత సులువు కాదు. అండాశయ క్యాన్సర్‌గా అనుమానించడానికి కొన్ని లక్షణాలు బయటపడవచ్చు.

**లక్షణాలు:**
కడుపు ఉబ్బరంగా, నొప్పిగా ఉండటం. అజీర్తి, వికారం, తేన్పులు తదితర జీర్ణసంబంధ సమస్యలు. యోని స్రావాలు అసాధారణంగా ఉండటం. మూత్రం ఎక్కువగా లేదా తరచుగా రావడం. అలసట, జ్వరం. ఎక్కువగా లేదా అంతకుముందులా ఆహారం తీసుకోకపోవడం. కొంచెం తినగానే కడుపు నిండినట్టు ఉండటం. ఊపిరి కష్టంగా ఉండటం. కలయిక కష్టంగా అనిపించడం. వెన్నునొప్పి లేదా నడుము నొప్పిగా అనిపించడం. అకస్మాత్తుగా బరువు పెరగడం లేదా తగ్గడం. నెలసరి సక్రమంగా లేకపోవడం. ముందస్తు పరీక్షల్లో బ్రాకా పాజిటివ్ రావడంతో ప్రముఖ హాలీవుడ్ నటి ఏంజెలినా జోలి ముందుజాగ్రత్తగా తన రెండు రొమ్ములు తొలగించుకుని రీకన్‌స్ట్రక్షన్ చేయించుకున్నారు. దీనివల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటుంది.


**వీరిలో ఎక్కువ...**
కుటుంబ నేపథ్యం కలిగిన స్త్రీలలో. పిల్లలు కలగని వారు. సంతానం కోసం అధిక మోతాదులో మందులు వాడిన వారిలో. హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరపీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారు. కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకునే వారిలో.



**వ్యాధి నిర్ధారణ ఇలా....** అనుమానిత లక్షణాలు ఉంటే అల్ట్రా సౌండ్‌లో సీఏ-125 మార్కర్ పరీక్ష చేయిం చుకోవాలి. దీంతోపాటు రక్త పరీక్షలు, పాప్ టెస్ట్ తదితర పరీక్షలతోపాటు సీటీ-స్కాన్, ఎంఆర్ఐ వంటివి కూడా అవసరమవుతాయి. రొమ్ము క్యాన్సర్‌కు కారణమయ్యే బ్రాకా జీన్ మ్యుటేషన్‌లో తేడాలు ఉన్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల వయసు నుంచి చేయించుకోవడం ఉత్తమం. మెనోపాజ్ దశకు ముందు నుంచే ఈస్ట్రోజన్ హార్మోన్‌ను మాత్రమే 5 నుంచి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే ముప్పు పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గేందుకు ఆస్కారం ఉంది. అన్ని క్యాన్సర్లలో లాగే అండాశయ క్యాన్సర్‌లోనూ 4 దశలు ఉంటాయి.
1వ దశ: వ్యాధి ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితమవుతుంది
2వ దశ: గర్భాశయానికి వ్యాప్తి చెందుతుంది.
3వ దశ: అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాపిస్తుంది. 4వ దశ: పైవాటితోపాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకుతుంది.

**సర్జరీ థెరపీలతో చికిత్స...** వ్యాధి దశల ఆధారంగా సర్జరీ చేయడం, థెరపీలు వంటి చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది. థెరపీలు ఎంతకాలం ఇవ్వాలో కూడా వ్యాధి ఉన్న దశపైనే ఆధారపడి ఉంటుంది. కుటుంబ నేపథ్యం ఉండి, బ్రాకా పాజిటివ్ వచ్చిన వారు పిల్లలు పుట్టిన తర్వాత ముందుజాగ్రత్తగా అండాశయాలను తొలగించుకోవచ్చు. ఒకవేళ క్యాన్సర్ ఉన్నట్టు నిర్ధారణ జరిగితే సర్జరీ, హైపెక్ కీమో థెరపీ చేస్తారు. హైపెక్ అనేది అత్యాధునిక చికిత్సా విధానం. ఇందులో సర్జరీ పూర్తయిన వెంటనే 41- 43 డిగ్రీల ఉష్ణోగ్రతతో కీమో ఇస్తారు. ఈ అండాశయ క్యాన్సర్ చికిత్స తర్వాత మళ్లీ 40 శాతం మందిలో తిరగబెట్టేందుకు ఆస్కారం ఉంది. అప్పుడు కూడా కీమో థెరపీతోనే చికిత్స అందిస్తారు. కొన్ని సందర్భాల్లో ఒక ప్రదేశంలోనే ఆలస్యంగా వస్తే రెండోసారి కూడా సర్జరీ చేయవచ్చు. మనోబలంతో ఉంటే మంచి ఫలితాలు, మెరుగైన జీవితాన్ని పొందడం సాధ్యమే.

**డా. గీతా నాగశ్రీ, సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్**



గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి టిటియూసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి గాంధీభవన్‌లో తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. - **హైదరాబాద్, (నినాదం న్యూస్):**

# పరిశుభ్ర హైదరాబాద్
## వారసత్వ వ్యర్థాలు తొలగింపు

కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి




**హైదరాబాద్, (నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి నిర్వహించిన 'పరిశుభ్ర హైదరాబాద్ - వారసత్వ వ్యర్థాలు తొలగింపు' పేరుతో 21 రోజుల ప్రత్యేక కార్యాచరణ కార్యక్రమాన్ని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ కార్యక్రమం 16 అక్టోబర్ 2024 నుండి 8 నవంబర్ 2024 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని వారసత్వ స్థలాల వద్ద సేకరించిన వ్యర్థాలను పూర్తిగా తొలగించి, అవి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు. ఇందులో భాగంగా ప్రత్యేక జట్లు ఏర్పాటు చేసి, నగరంలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీలు మరియు ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత మాట్లాడుతూ, "ఈ కార్యాచరణ, నగర పరిశుభ్రతను పెంపొందించడం మాత్రమే కాకుండా, వారసత్వ స్థలాల సంరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుంది. అందరి సహకారం అవసరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, శానిటేషన్ విభాగా అధికారులు, తార్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్

# ముంబై 'రియల్' కింగ్‌లు!

దేశంలోనే అత్యంత ఖరీదైన నగరమేది అంటే ముంబై అని టక్కున చెప్పేస్తారు. దేశ ఆర్థిక రాజధానిగా పిలిచే ఈ నగరంలో భూమి కొరత ఎక్కువగా ఉండటమే ధరలు ఆ స్థాయిలో ఉండటానికి కారణమని చెబుతారు. ఇంత ఖరీదైన నగరంలో స్లమ్ రిహాబిలిటేషన్ అథారిటీ (%ూ=ూ%) నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మహారాష్ట్రలోని మురికివాడల పునరాభివృద్ధి ప్రాజెక్టులను నియంత్రించే స్లమ్ రిహాబిలిటేషన్ అథారిటీ 2015 సర్వే ప్రకారం.. ముంబై రియల్ ఎస్టేట్ మార్కెట్ లక్ష ఎకరాలకుపైగా విస్తీర్ణంలో విస్తరించింది. ఇందులో నివాసయోగ్యమైన భూమి భాగం సుమారు 34 వేల ఎకరాలు.ఇందులో దాదాపు 20 శాతం భూమి తొమ్మిది మంది ల్యాండ్‌లార్డ్‌ల చేతిలోనే ఉంది. వీరిలో ప్రయివేటు సంస్థలు, వ్యాపార కుటుంబాలు, ట్రస్టులు ఉన్నాయి.

**అతిపెద్ద ల్యాండ్‌లార్డ్ గోద్రెజ్...** స్లమ్ రిహాబిలిటేషన్ అథారిటీ సర్వే ప్రకారం.. ముంబైలోని విఖ్రోలి ప్రాంతంలో గోద్రెజ్ కుటుంబానికి 3,400 ఎకరాలకు పైగా భూమి ఉంది. విఖ్రోలిలోని ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే పక్కనే ఈ భూమి ఉంది. అయితే ఈ భూమిపై కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ పరిమితులతో కూడిన భూమి విలువను పరిగణనలోకి తీసుకుంటే, అది దాదాపు రూ.30,000 కోట్లు ఉండవచ్చు. పరిమితులను లేకుండా అయితే రూ.50,000 కోట్లకు పైగా ఉంటుందని రియల్ ఎస్టేట్ ఎక్స్‌పర్ట్‌లు చెబుతున్నారు. గ్రోద్రెజ్ తర్వాత ఎఫ్ఈ దిన్షా ట్రస్ట్ రెండవ స్థానంలో ఉంది. మలాడ్, పరిసర ప్రాంతాల్లో ఇది దాదాపు 683 ఎకరాల భూమిని కలిగి ఉంది. ఎఫ్ఈ దిన్షా ఒక పార్సీ న్యాయవాది, ఫైనాన్సర్. 1936లో మరణించారు. ఈ భూమిని క్రమంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ వస్తోంది. ఇక మూడవ స్థానంలో ప్రతాప్‌సింగ్ వల్లభదాస్ సూర్జీ కుటుంబం ఉంది. ఈ కుటుంబానికి ముంబైలోని భాండూప్, దాని పరిసరాల్లో సుమారు 647 ఎకరాల భూమి ఉంది. నాల్గవ స్థానంలో ఉన్న జీజీబోయ్ అర్దేషిర్ ట్రస్ట్‌కు ముంబై లోని చెంబూర్‌లో 508 ఎకరాల భూమి ఉంది. ఆ తర్వాత ఏహెచ్ వాడియా ట్రస్ట్‌కు కుర్లాలో 361 ఎకరాలు ఉంది. ఇందులో చాలామ టుకు ఆక్రమణకు గురైంది. సర్వే ప్రకారం ముంబైలోని వివిధ ప్రాంతా ల్లో బైరామ్జీ జీజీబోయ్ ట్రస్ట్ 269 ఎకరాల భూమిని కలిగి ఉంది. ఇవే కాకుండా, సర్ ముహమ్మద్ యూసుఫ్ ఖోట్ ట్రస్ట్, వీకే లాల్ కుటుంబం వంటి ఇతర ప్రైవేట్ భూస్వాములకు కూడా ముంబైలోని కంజుర్‌మార్గ్, కండివాలి ప్రాంతంలో భారీగా భూములు ఉన్నాయి.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు దీపావళి కానుక..



దీపావళి సందర్భంగా ఉద్యోగులకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పబోతున్నట్లు తెలిసింది. డీఏను (కరవు భత్యం) 3 శాతం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. బుధవారం ఉదయం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు ఆమోదించినట్లు తెలిసింది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ మధ్యాహ్నం తర్వాత దీనిపై అధికా రిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. కేంద్ర కేబినెట్ నిర్ణయంతో కోటి మందికిపైగా ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ధి చేకూరనుంది. కాగా కేంద్ర ప్రభుత్వం సాధార ణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు. ఈ ఏడాది మార్చిలో కూడా ఉద్యోగుల డీఏను, పెన్షనర్ల డీఆర్‌ను కేంద్రం 4 శాతం పెంచిన విషయం తెలిసిందే.

# ఫ్లిప్‌కార్టులో ఎలక్ట్రిక్ స్కూటర్..
## ధర కేవలం రూ.43,749కే - ఒక్కసారి ఛార్జ్‌తో 100 కి.మీ

ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ కంపెనీ లెక్ట్రిక్స్ ఈవీ తన ఎలక్ట్రిక్ స్కూటర్‌పై భారీ తగ్గింపులను అందిస్తోంది. కంపెనీకి చెందిన ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పటి వరకు అతి తక్కువ ధరకే అందుబాటులో ఉంది. కంపెనీ ఒక పండుగ ఆఫర్‌ను విడుదల చేసింది. దాని హై స్పీడ్ లెక్ట్రిక్స్ ఈవీని రూ. 50,000 కంటే తక్కువ ధరకు అందించడానికి ఆఫర్ చేసింది. అయితే, వినియోగదారులు ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను పొందవచ్చు. మీరు ఈ-కామర్స్ వెబ్‌సైట్ ఫ్లిప్‌కార్ట్‌లో కేవలం రూ. 43,749కి లెక్ట్రిక్స్ ఎలక్ట్రిక్ హై స్పీడ్‌ను కొనుగోలు చేయవచ్చు. దీని కోసం కస్టమర్ బ్యాటరీని సేవగా చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో కేవలం రూ.43749కే అందుబాటులో ఉంది.

**ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కి.మీ...** ఈ ఆఫర్ పరిమిత కాలం మాత్రమేనని, ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుందని కంపెనీ తెలిపింది. మీరు మొత్తం పరిశ్రమలో దీని కంటే తక్కువ ధరలో ఎలక్ట్రిక్ స్కూటర్‌ని పొందలేరు. బ్యాటరీ యాజ్ ఏ సర్వీస్ ద్వారా కస్టమర్లకు ఉపయోగకరంగా ఉంటుందని కంపెనీ తెలిపింది. లెక్ట్రిక్స్ ఈవీ హై స్పీడ్ స్కూటర్ స్పెసిఫికేషన్ల గురించి మాట్లాడితే, ఈ స్కూటర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 100 కిమీల రేంజ్‌ను అందిస్తుంది. దీని గరిష్ట వేగం 50 కిమీ. ఇది కాకుండా ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ కూడా 3-4 గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. అదే సమయంలో దానిపై జీవితకాల బ్యాటరీ వారంటీ అందుబాటులో ఉంది.



**ఫ్లిప్‌కార్ట్‌లో ఎలక్ట్రిక్ స్కూటర్లు అందుబాటులో...** కంపెనీకి చెందిన అనేక ఎలక్ట్రిక్ స్కూటర్లు ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉన్నాయి. వాటి ధర రూ. 49,999 అయినప్పటికీ, వాటిని కొనుగోలు చేయడానికి అనేక బ్యాంక్ ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ఆ తర్వాత కస్టమర్లు ఈ స్కూటర్‌ను రూ. 43749కి కూడా పొందవచ్చు. వినియోగదారులు బ్యాటరీతో కూడిన ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటే, వారు దాని అసలు ధరను చెల్లించాలి. మీరు బ్యాటరీ లేకుండా స్కూటర్ కొనాలనుకుంటే, బ్యాటరీని వేరుగా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత దాని ధర 50,000 కి దగ్గరగా ఉంటుంది.

# ఐటీ, ఆటో షేర్ల అమ్మకాలు..
## నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు మరో సారి నష్టాల్లో ముగిశాయి. అంత ర్జాతీయ మార్కెట్‌లోని ప్రతికూల పవనాలు.. ఐటీ, ఆటో షేర్లలో అమ్మకాల కార ణంగా మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,646.60 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలయ్యాయి. మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేకపోయాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 81,932.15 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 81,358.26 కనిష్ఠానికి చేరుకున్నది. చివరకు 318.76 పాయింట్ల నష్టంతో 81,501.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 86.05 పాయింట్ల నష్టంతో 24,971.30 వద్ద ముగిసింది. 30 షేర్ల సెన్సెక్స్‌లో మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఐటీసీ, టైటాన్ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏషియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాభపడ్డాయి. సెక్టార్లలో, ఆయిల్, గ్యాస్, రియల్టీ, టెలికాం సూచీలు లాభాల్లో ముగియగా.. ఆటో, ఐటీ, ఫార్మా, మీడియా 0.5శాతం నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి.

# రీగల్ ఎడిషన్‌గా బాలెనో..



దేశీయ కార్ల దిగ్గజం మారుతి సుజుకీ..ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని నూతన ఫీచర్లతో రూపొందించిన బాలెనోను మార్కెట్‌కు పరిచ యం చేసింది. ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్‌లో ఇప్పటికే కీలకపాత్ర పోషిస్తున్న బాలెనోను లిమిటెడ్ ఎడిషన్‌గా అందుబాటులోకి తీసుకొ చ్చింది. రెండు రకాల్లో లభించనున్న ఈ కారు రూ.6.66 లక్షల నుంచి రూ.9.83 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూం నకు సంబంధించినవి. ఈ ప్రత్యేక ఎడిషన్‌లో నూతన గ్రిల్ అప్పర్ గార్నిష్, ఫాగ్ ల్యాంప్, నూతన సీట్ కవర్లు, తొమ్మిది ఇంచుల స్మార్ట్‌ప్లే ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రాం వంటి 40 అడ్వాన్స్‌డ్ స్మార్ట్ ఫీచర్స్‌తో తయారు చేసింది.

# కొమురం భీం వర్ధంతి భద్రతా ఏర్పాట్లు పూర్తి

- ఎస్పీ డివి శ్రీనివాసరావు



**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** కొమురం భీమ్ 84 వ వర్ధంతి కార్యక్రమానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు తెలిపారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేన్ ఘాట్ గ్రామం లో గురువారం జరగబోయే కొమరం భీమ్ వర్ధంతి వేడుక కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కగారు రానున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం రోజున కెరమెరిలోని స్టార్ట్ ఫంక్షన్ హాల్ లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రతాపరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి బ్రీఫింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇతర రాష్ట్రాల నుండి ప్రజల అధిక సంఖ్యలో హాజరవుతారన్న నేపథ్యం లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, పార్కింగ్, విఐపి పార్కింగ్ , హెలిప్యాడ్, ఇతర ప్రాంతాల వద్ద బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ తెలిపారు. పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన మరియు చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని, డ్యూటీ ప్రదేశంలో ఏదైనా అవాంఛనీయ ఘటన ఎదురైనట్లయితే వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ బందోబస్తులో అదనపు ఎస్పీలు ఒకరు , డిఎస్పీలుముగ్గురు, 15మంది సీఐలు , 28 ఎస్సైలు మొత్తంగా 460 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది , ఇందులో ఆసిఫాబాద్ జిల్లాతో పాటు, రామగుండం కమిషనరేట్, భూపాలపల్లి ,జగిత్యాల, ములుగు జిల్లాల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నట్లు ఎస్పి గారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ అడ్మిన్ ప్రభాకర రావు, ఆసిఫాబాద్ డిఎస్పీ కరుణాకర్, కాగజ్నగర్ డిఎస్పి రామానుజన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సీఐలు, ఆర్.ఐ లు,ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో హమాలీలకు నూతన రేట్లు



**బెల్లంపల్లి అక్టోబర్ 15 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గ్యాస్ లారీల నుండి సిలిండర్ లను గోడౌన్ లో వద్ద దించడం,ఎక్కించడం వంటి పనులకు హమాలీలకు నూతనంగా హమాలి రేట్లు అమల్లోకి వచ్చాయని బెల్లంపల్లి హమాలీ కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షుడు గెల్లి రాజలింగు యాదవ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దలారీ హమాలి కూలీ రేటు1850, చిన్నలారీ 1350 గా నిర్ణయిస్తు యాజమాన్యం, సంఘం మధ్య సయోధ్య ఒప్పందం కుదిరిందన్నారు. ఈ నూతన రేట్లు అక్టోబర్1నుండి అమల్లోకి వచ్చాయన్నారు. పలువురు హమాలీలు పాల్గొన్నారు.

## నాణాల చెల్లుబాటుపై అవగాహన



**మంథని టౌన్ అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** పది రూపాయల నాణెం చెల్లుబాటుపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి అన్ని వర్గాలలో వాడకంలోకి తెచ్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రయత్నాలను ముమ్మరం చేసింది ఇందులో భాగంగా మంథని పట్టణంలోని హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం రిటైల్ వ్యాపారులు,కిరాణ దుకాణాలు, చిరు వ్యాపారులకు రూ.10 నాణేల చెల్లుపాటు పై అవగాహన కల్పించారు. ఎలాంటి అనుమానాలు లేకుండా ఈ కాయిన్స్ ను తీసుకోవచ్చని, అవి ఎక్కడైనా చెల్లుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఎఫ్.సి మేనేజర్ శ్రీకాంత్ గొడిసెల, అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు ఓటుతో గుణపాఠం చెప్పిన ప్రజలు

- జమ్మూ,హర్యాణా ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం
- మోదీ చతురతకు తిరుగులేదని నిరూపించిన ఎన్నికలు
- ప్రతీబూత్‌లో 200 సభ్యత్వాలు చేయాల్సిందే
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్



**పెద్దపల్లి,అక్టోబర్ 16(నినాదం) :** కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు ఓటుతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి హర్యాణా, జమ్ముకాశ్మీర్ ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా బుదవారం జిల్లా కార్యాలయంలో ఇంచార్జీలతో సమీక్షా సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ,ప్రధాని నరేంద్రమోదీ చతురతకు తిరుగులేదని రెండు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలు మరోసారి నిరూపించాయని ఆనందం వ్యక్తం చేశారు. దేశభద్రతను సైతం ఉగ్రవాదులకు ఫణంగా పెట్టడానికి కూడా కాంగ్రెస్ పార్టీ వెనకాడబోదని, అలాంటి పార్టీని ప్రజలు తరిమికొడుతున్నారని అభిప్రాయపడ్డారు.

**ఆలయాలపై దాడులు అమానవీయం..**

కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట హిందూ దేవాలయలపై దాడులు పరిపాటి అయ్యాయని దుగ్యాల మండిపడ్డారు. దేవీదేవతల విగ్రహాలను ధ్వంసం చేసే వారిపై చర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలం అయ్యారని ఆగ్రహించారు.

**ప్రతీబూతులో 2వందల సభ్యత్వాలు..**

అతిత్వరలో స్థానిక సంస్థల ఎలక్షన్లకు నగారా మోగే అవకాశముందన్న ప్రదీప్,అందుకు తగ్గట్టు ప్రతీబూతులో కమిటీ బలోపేతంపై దృష్టి సారించాలని కార్యకర్తలకు సూచించారు. 2 వందలకు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని దిశానిర్దేశనం చేశారు. జిల్లాలోని నాలుగు నగరపాలికలను గెలుచుకునేలా ప్రణాళికలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ పొల్సాని సంపత్ రావు మరియు నాయకులు సభ్యత్వ నమోదు ఇంచార్జీలు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## గుడ్లబోరిలో అధికారుల క్రాప్ బుకింగ్

**సిర్పూర్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం లోని గుడ్లబోరి గ్రామ శివారులో జిల్లా వ్యవసాయ అధికారి రావూరి శ్రీనివాసరావు బుధవారం క్రాప్ బుకింగ్ కార్యక్రమం నిర్వహించారు. గుడ్లబోరి గ్రామంలో కేటాయించిన 15 సర్వే నెంబర్లలో రైతులు వేసిన వివిధ పంటల వివరాలు ఆయన నమోదు చేశారు. ఈ సర్వే ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేసిన పంటల వివరాలు సరిగా ఉన్నాయా లేదా అనేది కచ్చితంగా తెలుస్తుందని తెలిపారు. ఆన్లైన్లో నమోదు చేయడం ద్వారా రైతులు పంటలు అమ్ముకునే సమయం లో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో వివిధ పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి చౌదరి అంజన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ–శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సంయుక్త ఆధ్వర్యంలో మహిళ సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ–ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళా సంఘాల సభ్యులు మరింత ఉపాధి పొందే అవకాశాలు ఉన్నాయని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళ శక్తి పథకం ద్వారా వివిధ వ్యాపార అంశాలు చేపట్టేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, తద్వారా అదనపు ఆదాయాన్ని పొందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమాఖ్య ద్వారా 270 మహిళా సంఘాలకు 16 కోట్ల రూపాయల బ్యాంకు రుణం చెక్ ను, 2 కోట్ల రూపాయల స్త్రీ నిధి రుణం చెక్కును మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జిల్లా పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళ సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ప్రభుత్వం మహిళ సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా మహిళ శక్తి, మహాలక్ష్మి, గృహ జ్యోతి తదితర అనేక పథకాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని, జిల్లాలోని అర్హులైన లబ్దిదారులకు గ్యారెంటీ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందించే విధంగా అధికారుల సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. పి.వి.టి.జి. గ్రామాలలో ప్రజలకు మరింత అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద మొబైల్ వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వైద్య సేవలు అందించే మొబైల్ వాహనాలను బుధవారం ప్రారంభించడం జరిగిందని, పి.వి.టి.జి. గ్రామాలలో ప్రతి ఆవాసానికి మొబైల్ వాహనాల ద్వారా వెళ్లి ప్రజలకు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. పి.వి.టి.జి.ల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, సెర్ప్ సిబ్బంది, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, జిల్లా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యంతో చదివితే విజయం వరిస్తుంది


- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్
- ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ఓరియంటేషన్ డే



**పెద్దపల్లి అక్టోబర్ 16(నినాదం) :** ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ లు హాజరై విద్యార్థులను వారి భవిష్యత్తు గురించి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులు ఎంబీఏ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వైపు అడిగేయడం శుభసూచికమని అన్నారు. ట్రినిటీ కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించడం కొరకు వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ స్థాపించారని గుర్తుచేశారు. ఎంబీఏ మొదటి సంవత్సరం నుండే ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను నేర్చుకుంటూ క్రమశిక్షణతో చదివి ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి కార్యాచరణలో విద్యార్థులను తీర్చిదిద్దడం కొరకు అన్ని వసతులు కల్పిస్తూ తమ యొక్క కళాశాల లో 15 సంరాల పైగా అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యార్థులకు బోధన అందిస్తూ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా కార్యక్రమాల రూపొందిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించే విధంగా సెమినార్స్, ఇండస్ట్రియల్ విజిట్స్, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కాన్ఫెరెన్సెస్ ఇలాంటివి విద్యార్థులు అందిస్తామని అన్నారు. ట్రినిటీ కళాశాల పై నమ్మకం ఉంచి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్,విభాగ అధిపతి డాక్టర్ ఆరిఫ్ ,సీనియర్ ఉపాధ్యాయులు డాక్టర్ కౌశల్య , రామ్మోహన్ మరియు ఆధ్యాపకులు రమేష్, శ్రీలత,సాయి శ్రావణి,సన, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించని జిల్లా కలెక్టర్‌ను మార్చండి

- మంత్రి సీతక్కకు డీవైఎఫ్ఐగా వినతిపత్రం



**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్) :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మౌలిక సౌకర్యాల కల్పన లో,విద్యా ,వైద్యం,రంగాలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాలని గతం లో జిల్లా కలెక్టర్ కు అనేక సందర్భంలో వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ వాటిని పరిష్కరించకుండా, ఉదాసినంగా వ్యవహరించడం,చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనీ జిల్లా కలెక్టర్ ను మార్చాలని బుధవారం రోజున జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల కార్యక్రమాల కొరకు వచ్చిన గిరిజన శాఖ మంత్రి జిల్లా ఇచ్చార్జీ మంత్రి సీతక్క కు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీ విద్య ,వైద్య రంగా సమస్యలు పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ ని తక్షణమే మార్చండి అని వినతి పత్రం ఇవ్వడం ఇచ్చారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుదని , అనేక సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు తెలిపారు. కేజీబీవీ, మోడల్ కళాశాల నందు ఖాళీ అయిన ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానం ప్రహరీ గోడలు నిర్మించాలి, మోడల్ డిగ్రీ కళాశాలలో అనేక సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , కళాశాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదు, మైదానం ప్రహరీ గోడ మరియు త్రాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు , పోస్ట్ మెట్రిక్ బాలికల, బాలుర హాస్టల్ లకి సొంత భవనం లేక అద్దె భవనంలోని కొనసాగుతున్నాయని ,వారికి సొంతభవనం కొరకు స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టల్ భవనము పూర్తయ్యే దశలో ఉన్నప్పటికీ నిధులు లేవు అనే పేరుతో దానిని అక్కడికే పనులు ఆపివేశారని , వెంటనే దానిని ప్రారంభించాలని కోరారు , అదేవిధంగా గిరిజన బాలికల డిగ్రీ కళాశాలకు సొంత భవనం కొరకు స్థలం కేటాయించి భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా డైట్ కళాశాల భవనము ప్రారంభమైనప్పటికీ దాని అడ్మిషన్లు తీసుకోవడం లేదు, అదేవిధంగా ఆ డైట్ కళాశాల కు ప్రహరీ గోడ రోడ్ సౌకర్యం కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలకు సొంత భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని భవనాలని పూర్తి చేయాలని కోరారు. అక్రమాలకు పాల్పడుతున్న మదర్ థెరిస్సా డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా వైద్యములో జిల్లాలోని ప్రజలకు అరకొరగా వైద్య సేవలు అందుతున్నాయని , పేరుకే పెద్ద ఆసుపత్రి జిల్లా కేంద్రంలో ఉన్నప్పటికీ, రిఫరల్ ఆస్పత్రిగా ఉన్నదని , అందులో సౌకర్యాలు లేవు సరి పడ డాక్టర్లు లేరు, మందులు లేవు కనీసం విద్యుత్ సౌకర్యం కూడా సరిగ్గా లేదు. డయాలసిస్ సెంటరు లో సౌకర్యాలు లేక ఆ రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ని తెలిపారు , డాక్టర్లని పూర్తిస్థాయిలో నియమించాలని మందులు అందే విధంగా చొరవ చూపాలని, ఈ సమస్యలపై గతంలో ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు డివైఎఫ్ఐ గా పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదుఅన్నారు. వాటిని కనీసం పర్యవేక్షణ కూడా చేయడం లేదని విద్యా, వైద్యం రంగంపై చాలా నిర్లక్ష్యం వైఖరి ఉందని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ గారిని మార్చాలని మంత్రి సీతక్క గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

- పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలి
- ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



**పెద్దపల్లి, అక్టోబర్16(నినాదం):** ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఏబీవిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల పెండింగులో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ రూ,7 వేల 5 వందల కోట్ల రూలను వెంటనే విడుదల చేయాలని,యేళ్ళ తరబడిగా ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలరుషిప్పులు విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభవించు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి యేడాది కావొస్తున్నా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్,స్కాలరుషిప్పులు విద్యార్థుల హక్కని,వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని ధ్వజమెత్తారు. డిగ్రీ,పీజీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్నా,విద్యవ్యవస్థ తీరు మారడం లేదని నిస్సహాయత వ్యక్త పరిచారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని రాజశేఖర్ స్పష్టం చేశారు.

## కనుకులలో న్యాయ విజ్ఞాన సదస్సు



**సుల్తానాబాద్, అక్టోబర్ 16 (నినాదం న్యూస్):** మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యం లో బుధవారం మండలంలోని కనుకుల గ్రామం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు,ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. గ్రామాల్లో వివిధ పనుల కు వెళ్ళే కార్మికులకు ప్రభుత్వం భీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ ఆవుల లక్ష్మీరాజం, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, ఆకారపు సరోత్తం రెడ్డి, నేరెళ్ల శంకరయ్య, గ్రామ కార్యదర్శి రాధ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి




**ఆసిఫాబాద్, అక్టోబర్ 6(నినాదం న్యూస్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు డిగ్రీ,జూనియర్ కళాశాలలకు రావాల్సిన స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసనలో భాగంగా బుధవారం రోజున కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో ప్రైవేటు కళాశాల యజమాన్యాల ఆధ్వర్యంలో విద్యార్థులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యజమాన్యల ప్రతినిధులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల నిర్వహణ కష్టతరంగా భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలనీ కోరారు. చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తెలిపారు.

## వార్డులో వీధి లైట్లకు మరమ్మతులు



**బెల్లంపల్లి అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో మున్సిపల్ సిబ్బంది వీధిలైట్లకు బుధవారం మరమ్మతులు చేశారు. 13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఎలక్ట్రీషియన్,సిబ్బంది కాల్ టెక్స్ ఏరియాలోని షరీఫ్ అనే వ్యక్తి ఇంటి ముందు,అదేవిధంగా గంగారం నగర్ ఏరియాలోని రహమతుల్లా ఇంటి ముందు పాడైపోయిన వీధి దీపాలను పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడంతో స్థానిక బస్తీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## మంచిర్యాల సీఐ ఆకస్మిక బదిలీ

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 16 (నినాదం న్యూస్) :** మంచిర్యాల పోలీస్ స్టేషన్ లో సిఐగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్.బన్సిలాల్ ను మల్టీ జోన్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాల్సింది ఆదేశాలు జారీ చేశారు. మంచిర్యాల పట్టణ సిఐగా రామగుండం ఐటీ సెల్ లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్.ప్రమోద్ రావు ను మంచిర్యాల పట్టణ సిఐగా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు నియమించారు.

## ఆర్జీ-2 లో 53వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు






**8ఇంక్లైన్ కాలనీ, అక్టోబర్ 16( నినాదం) :** మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో రెండు రోజుల పాటు నిర్వహించను న్న 53 వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు బుధవారం పారంభమయ్యాయి. ప్లానింగ్, అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ ఉమేష్ ఎం. సావర్కర్ హాజరయ్యారు. మైన్స్ రెస్క్యూ జెండాను ఆవిష్కరించి రెస్క్యూ సభ్యుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం డ్రా తీసి పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని ముఖ్య అతిధి, చీఫ్ జడ్జ్ ఉమేష్ ఏం. సావర్కర్ తెలిపారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సభ్యులను ఎంపిక చేసి ధన్ బాద్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఎలాంటి ఒత్తిడికి లేకుండా టీం సభ్యులు తమ ప్రతిభను కనబరచాలని ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్,పా జి.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఎన్.నాగేశ్వర్ రావ్ , జార్జ్ జాన్, జ్ఞానేశ్వర్ ,వెంకన్న బానోతు, అప్పల నాయుడు , దిలీప్ కుమార్ , రాజీవ్ వర్మ , సనత్ కుమార్, కమలేశ్ కుమార్ వర్మ,ప్రేమ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ కార్పోరేట్ జీఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ–2 జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ, రెస్క్యూ జీఎం కె.శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ–1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఏఎల్పీ జీఎం శ్రీ వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## మహిళల నిరసన




**మంథని అక్టోబర్ 16( నినాదం న్యూస్) :** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మహిళలు బైఠాయించి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. గత సంవత్సరం దసరా, దీపావళి పండుగల, దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కూలి పనులు చేశామని, గ్రామ పంచాయతీ తీర్మాణం మినిట్స్ బుక్ లో కూడా కూలిల బిల్లులు చేయాలని పంచాయతీ సెక్రటరీ నమోదు చేశారని తెలిపారు. సంవత్సరం గడిచిన ఇప్పటి వరకు కూలి బిల్లులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ గృహాల మంజూరుకు
# అర్హులను ఎంపిక చేయాలి



**జగిత్యాల, అక్టోబర్ 16(నినాదం న్యూస్):** ఇందిరమ్మ గృహాలు అందించేందుకు అర్హులను ఎంపిక చేయాలని సి ఈ ఈశ్వరయ్య అధికారులకు సూచించారు. ఇందిరమ్మ గృహల లబ్ధిదారుల ఎంపికకు హైదరాబాదు నుండి తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి ఈ ఈశ్వరయ్య అన్ని జిల్లాల నోడల్ అధికారులు, మండల పరిషత్ అధికారులతో సమావేశం నిర్వహించినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహలకు లబ్ధిదారులకు ఎంపికకు జిల్లాలని నోడల్ అధికారులు హౌసింగ్ అధికారులు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ సి ఈ జిల్లా నుండి వచ్చిన టెక్నికల్ టీం సూచనలు చేస్తారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ అప్లికేషన్ గ్రామ సర్వేయర్, పంచాయతి సెక్రటరీ లను నియమించాలని తెలిపారు. అప్లికేషన్లు పరిశీలనలకు ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా అర్హత అనర్హత పరిశీలించి ఎంపీడీవో ద్వారా మండల లాగిన్‌లో అర్హత ఉన్న లబ్ధిదారులను నమోదు చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు నియోజకవర్గంలోని ప్రభుత్వ నిర్ణయించిన గృహలకు, కులాల వారిగా జిల్లా కోఆర్డినేటర్ ద్వారా వెరిఫై చేయించి జిల్లా కలెక్టర్ నియోజకవర్గాల వారిగా మంజూరు ఇవ్వాలని వీడియోస్ కాన్ఫరెన్స్ లో సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా నోడల్ అధికారి అదనపు కలెక్టర్ పి రాంబాబు, జిల్లా డి ఈ ఈ రాజేశ్వర్, జిల్లా మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

## సెల్ టవర్ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**జగిత్యాల, అక్టోబర్ 16(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణం కరీంనగర్ రోడ్, భాగ్యనగర్ స్ట్రీట్ వర్క్ షాప్ ప్రాంతంలో నిర్మిస్తున్న ఒక ప్రైవేట్ సెల్ టవర్ నిర్మాణంపై స్థానిక కాలనీవాసుల నుండి సర్వత్రా నిరసన వ్యక్తం అవు తోంది. ఎలాంటి అనుమతి లేకుండా కాలనీలో నిర్వహిస్తున్న టవర్ పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెల్ టవర్ నిర్మాణంపై చిన్న పిల్లలకు, వృద్ధులకు హాని ఉంటుందని కనీసం కాలనీలో ఎవరిని కూడా సంప్రదించ కుండా అధికారులు ఎలా అనుమతి ఇస్తారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయమై కాలనీకి చెందిన పలువురు జిల్లా కలెక్టర్ కు బుధవారం ఫిర్యాదు చేశారు. కాలనీలో ఎవరిని కూడా సంప్రదించకుండా స్థల యజమాని కూడా టవర్ నిర్మాణానికి ఎలా అనుమతిస్తాడని కాలనీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట చర్యలు : రాష్ట్ర మంత్రి సీతక్క



**ఆసిఫాబాద్ అక్టోబర్ 16(నినాదం న్యూస్):** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పునరుద్ఘాటించారు. జిల్లా పర్యట నలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆమెకు జిల్లా కలెక్టర్ వెంక టేష్ దోత్రే, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్త, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి లు జిల్లా కేంద్రం లోని అటవీశాఖ గెస్ట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం గుండి గ్రామంలో పదో తరగతి వరకు ఉన్నతీకరించిన పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అవస రమైన చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల ఉన్నతీకరణతో గ్రామీణ ప్రాంతంలో విద్య అభివృద్ధి చెందుతుందన్నారు గుండి గ్రామానికి మధ్యలో అడ్డుగా ఉన్న పెద్దవాగుపై వంతెన సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. గుండి గ్రామం నుండి కనరగాం రహదారి కూడా పూర్తి చేస్తామన్నారు. గ్రామీణ రహదా రుల అభివృద్ధి కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు లేని చోట అవసరమైన రహదారులు నిర్మిస్తామ న్నారు. ఇదే సందర్భంలో గ్రామ మాజీ సర్పంచ్ పెండింగ్ బిల్లుల కోసం అడగగా మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం తిరిగి వచ్చేటప్పుడు వాగులో నడుచుకుంటూ రావడంతో నాయకులు ఆమెను అనుసరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## మాతా-శిశు మరణాల నియంత్రణపై
# ప్రత్యేక దృష్టి సారించాలి
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 16 నినాదం న్యూస్ :** జిల్లాలో మాతా-శిశు మరణాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్ జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీశ్రజ్, ఐ.ఎం.ఎ. జిల్లా అధ్యక్షులు డా.రమణ, ఫాక్సీ జిల్లా అధ్యక్షురాలు డా.స్వరూపలతో కలిసి ప్రోగ్రాం అధికారులతో జిల్లాలో మాతా-శిశు మరణాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతా-శిశు మరణాల రేటు పూర్తిగా నియంత్రించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకొని వైద్య పరీక్షలు, మందులు పొందే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గర్భస్థ సమయంలో మహిళలలో ఏర్పడే ఊబకాయం, రక్తపోటు ఇతర వ్యాధులను నియంత్రించేందుకు ప్రతి రోజు చేయవలసిన వ్యాయామం, యోగాసనాలతో పాటు తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అత్యవసర సమయాలలో గర్భిణులకు 2డి ఇకో చేసేందుకు అవసరమైన సాంకేతిక సిబ్బందిని నియమించుకోవాలని, తక్కువ బరువుతో జన్మించిన చిన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లలకు 100 శాతం వాక్సినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా.అనిత, డా.కృపాబాయి, డా. సుధాకర్ నాయక్, జిల్లా సంక్షేమాధికారి స్వరూపారాణి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ డా. కృష్ణవేణి, డి.పి.ఓ. ప్రశాంతి, వైద్యాధికారులు, సి.హెచ్.ఓ. వెంకటేశ్వర్లు, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు


## మేడారం జాతరను జాతీయ పండుగగా
# గుర్తింపునిస్తాం
### రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గిరిజనుల ఆరాధ్య దైవం మేడారం వనదేవతలు సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తింపు కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యమవుతుందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం ములుగు జిల్లా మేడారం లోని సమ్మక్క సారలమ్మ వనదేవతలను మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు దంప తులతో పాటు వారి కూతురు సుస్మిత పటేల్, అల్లుడు అభిలాష్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు మంత్రికి అమ్మ వార్ల చీరె, పసుపు కుంకుమలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రెండేళ్ల కోసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ పండుగగా గుర్తించే దాకా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టు వదలదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన జాతరను దిగ్విజయవంతంగా చేపట్టిందని ఆమె గుర్తు చేశారు. దేవాదాయ శాఖ తరపున మంత్రిగా తాను, గిరిజన బిడ్డ, మంత్రి సీతక్క సమ్మక్క సారక్క జాతర ప్రాంత అభివృద్ధి కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. తమ కుల దైవమైన సమ్మక్క సారక్కలను ప్రతి ఏటా దర్శించుకో వడం ఆనవాయితీగా కొనసాగుతుందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనించాలనీ, రాష్ట్ర ఆర్థిక కష్టాలు గట్టెక్కాలనీ అమ్మవార్లను వేడుకున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆశయాల సాధనకు వనదేవతలు శక్తి సామర్థ్యాలను ప్రసాదించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు.



## పరిహారం సమస్యలుంటే దరఖాస్తు చేసుకోవాలి
### అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్16( నినాదం):** రామగిరి మండలం బుధవారం పేటలో భూ సేకరణ పక్రియలో ఏవైనా ఇబ్బందులుంటే దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తెలి పారు. పెద్దపల్లి కలెక్టరేట్లో సింగరేణి భూసేకరణ ప్రక్రియపై బుధవారం అధికారులు, రైతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సింగరేణి ఆర్జి-3 పరిధిలోని రామగిరి మండలం బుధవారం పేటలో 88.20 ఎకరాల భూసేకరణ చేస్తున్నా మని అన్నారు. అవార్డు ఎంక్వైరీ, పి.ఎన్.డి.పి సమయంలో రైతుల పేర్ల మిస్సైనా, పొలాల్లోని చెట్లు, నిర్మాణాలకు పరిహారం రాని పక్షంలో దరఖాస్తు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

---

సినిమా నినాదం

# హిందీలో హిట్.. మిగతా చోట్ల లైట్




టాలీవుడ్ నుంచి కల్కి తర్వాత అత్యధిక అంచనాలతో విడుదలైన పాన్ ఇండియా సినిమా.. దేవర. సెప్టెంబరు 27న ఈ చిత్రం ప్రేక్షకులను పలకరించింది. టాక్ కొంచెం అటు ఇటుగా ఉన్నా.. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్లో భారీ వసూళ్లే సాధించింది. ఆ తర్వాత కొంచెం డల్ అయినట్లు కనిపించినా.. దసరా సెలవులను ఉపయోగించుకుని నిలకగా కలెక్షన్లు రాబట్టింది. ఇంకా కూడా ఈ సినిమా రన్ కొనసాగుతోంది. కాకపోతే ప్రస్తుతం వసూళ్లు నామమాత్రంగా ఉన్నాయి. ఐతే పేరుకు పాన్ ఇండియా సినిమా కానీ దేవర మేజర్ వసూళ్లను తెలుగు వెర్షన్ నుంచే రాబట్టింది. 80 శాతం పైగా వసూళ్లు తెలుగు నుంచి వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యుఎస్‌లో, కర్ణాటకలో తెలుగు వెర్షన్ అదరగొట్టింది. కానీ సౌత్‌లో మిగతా చోట్ల దేవర పెద్దగా ప్రభావం చూపలేదు. తమిళ జనాలు దేవరను అంతగా పట్టించుకోలేదు. అక్కడ వసూళ్లు నామమాత్రం. మలయాళంలోనూ పరిస్థితి అంతంతమాత్రమే. దేవర తెలుగులో కాకుండా ప్రభావం చూపింది హిందీలో మాత్రమే. అక్కడ ఈ సినిమా హిట్ రేంజిని అందుకుంది. పెద్దగా బజ్ లేకుండా రిలీజైన దేవర హిందీ వెర్షన్‌కు మాస్ నుంచి మంచి రెస్పాన్సే వచ్చింది. తొలి వీకెండ్లో రూ.25 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది దేవర. ఆ ఊపు చూస్తే వంద కోట్ల మార్కును కూడా అందుకుంటుందా అనే చర్చ నడిచింది. కానీ దేవర ప్రస్తుతానికి హిందీలో రూ.65 కోట్లే కలెక్ట్ చేయగలిగింది. కానీ ఇది కూడా చిన్న నంబరేమీ కాదు. విడుదలకు ముందు దేవరకు నార్త్ ఇండియాలో బజ్ కనిపించలేదు. అడ్వాన్స్ బుకింగ్స్ నామమాత్రంగా కనిపించాయి. కానీ తొలి రోజు నుంచి సినిమా బాక్సాఫీస్ దగ్గర బలంగానే నిలబడింది. యావరేజ్ కంటెంట్ ఉన్న సినిమాతో ఈ వసూళ్లు సాధించడం విశేషమే. తెలుగులో దేవర చాలా చోట్ల బయ్యర్లకు లాభాలు అందించింది. కొన్ని ఏరియాల్లో జస్ట్ బ్రేక్ ఈవెన్ అయింది. ఓవరాల్‌గా దేవరకు సంతృప్తికర ఫలితం వచ్చినట్లే.

## మెగా రివ్యూ జరుపుకుంటున్న విశ్వంభర



ఇటీవలే విడుదలైన విశ్వంభర టీజర్ కొచ్చిన మిశ్రమ స్పందన ఊహించినట్టే చిరంజీవి దాకా వెళ్ళిపోయింది. విఎఫ్ఎక్స్ క్వాలిటీ మీద అధిక శాతం నెగటివ్ రెస్పాన్స్ రావడంతో సోషల్ మీడియా ట్రోలింగ్ గట్టిగానే జరిగింది. యాంటీ ఫ్యాన్స్ పనిగా కొందరు అభిమానులు సమర్థించుకున్నప్పటికీ 5జి కాలంలో గ్రాఫిక్స్ నాణ్యతను చిన్న పిల్లాడు సైతం సులభంగా జడ్జ్ చేయగలుగుతున్నాడు. ఆది పురుష్ బాలేదనే సంగతి పక్కనపెడితే ఆన్ లైన్ పోస్ట్ మార్టం వల్లే ఎక్కువ డ్యామేజ్ జరుపుకుంది. ఇప్పుడు విశ్వంభరకు సైతం అలా జరిగే సూచనలు ఉండటంతో మెగా టీమ్ వెంటనే అలెర్టయిపోయింది. అంతర్గత సమా చారం మేరకు పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకునే పనిని చిరంజీవే స్వయంగా పర్యవేక్షిస్తున్నారట. భోళా శంకర్ డిజాస్టర్ తర్వాత అదే పనిగా ఇంత గ్యాప్ తీసుకుని, కళ్యాణ్ కృష్ణకు ఓకే చెప్పిన సినిమాను వదలు కుని మరీ విశ్వంభరకు ఓటేశారు మెగాస్టార్. అలాంటప్పుడు రాజీపడే సమస్యే ఉండదు. కానీ ఊహించని విధంగా విశ్వంభరకు ఇలాంటి టాక్ రావడంతో తనతో గతంలో పని చేసి, ఎక్కువ ర్యాపో ఉన్న ఒకరిద్దరు దర్శకులతో దీని గురించి చర్చిస్తున్నట్టు తెలిసింది. వశిష్టకు ఇబ్బంది లేకుండా ఏం చేస్తే బాగుంటుందనే దాని మీద చోటా కె నాయుడు సైతం వీటిలో పాల్గొంటున్నారట. విడుదల ఎప్పుడో మేలో అనుకుంటున్నారు కాబట్టి చేతిలో ఇంకా ఆరు నెలలకు పైగా సమయముంది. ఒకటికి పదిసార్లు అవుట్ ఫుట్ చెక్ చేసుకోవచ్చు. షూటింగ్ దాదాపు అయిపోయింది కనక టెన్షన్ లేదు. ఒక క్రమ పద్ధతి ప్రకారం అన్నీ సర్దుబాటు చేయొచ్చు. యువి బడ్జెట్ విషయంలో కాంప్రోమైజ్ అయ్యే బాపతు కానప్పటికీ ఇలా ఎందుకు జరిగిందో విశ్లేషణ చేసుకోవాలి. టీజర్ లో చూపించిన కొన్ని షాట్స్ అసలు సినిమాలో లేవని, లెన్త్ కోసం ఏఐ వాడితే అవే చేటు చేశాయని చిత్ర బృందం భావిస్తోందట. ఈ డ్యామేజ్ తగ్గాలంటే ట్రైలర్ తో సరిచేయాలి. రిలీజ్ దూరంలో ఉంది కనక వెయిటింగ్ తప్ప వేరే ఆప్షన్ లేదు.

# రజినీ మీదా నెగెటివ్ ట్రెండా?




సూపర్ స్టార్ రజినీకాంత్‌ను ఆయన అభిమానులు ఎంతగా అభిమానిస్తారో, ఆరాధిస్తారో తెలిసిందే. ఐతే ఎంత ఎదిగినా ఒదిగి ఉండడమే కాక..వివాదాలకు దూరం గా ఉంటూ.. సున్నితంగా మాట్లాడే రజినీని ఇతర హీరోల అభిమానులు కూడా ఎంతో గౌరవిస్తుంటారు. ఆయన్ని నో నెగెటివిటీ స్టార్‌గా చెప్పొ చ్చు. కానీ సోషల్ మీడియా పుణ్యమా అని అలాంటి హీరో మీద కూడా అదే పనిగా నెగెటివ్ ట్రెండ్ చేసే పరిస్థితులు వచ్చేశాయి. సూపర్ స్టార్ తాజాగా వేట్టయన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. జై భీమ్ లాంటి గొప్ప సినిమా తీసిన టీజీ జ్ఞానవేల్ రూపొందిం చిన చిత్రమిది. జై భీమ్ తరహాలోనే మరోసారి సామాజిక అంశాలతో కథను అల్లుకు న్నాడు జ్ఞానవేల్. రజినీ కూడా తన ఇమేజ్‌ను పక్కన పెట్టి విభిన్నమైన ప్రయత్నం చేశాడు. ఐతే సినిమాకు యావరేజ్ టాక్ వచ్చింది. కానీ ఇది తీసి పడేయదగ్గ మూవీ అయితే కాదు. ఐతే సినిమా నచ్చకపోతే బాలేదు అని చెప్పొలి కానీ.. అదే పనిగా సోషల్ మీడియాలో దాన్ని ట్రోల్ చేయడం, నెగెటివ్ ట్రెండ్ చేయడమే విడ్డూరం. వేట్టయన్ సినిమా చూసి తాము మానసిక ప్రశాంతత కోల్పోయామని.. టికెట్ డబ్బులు వెనక్కి ఇవ్వాలని ఒక రోజంతా నెగెటివ్ ట్రెండ్ చేశారు. అనే హ్యాష్ ట్యాగ్ నిన్న ఇండియా లెవెల్లో ట్రెండ్ అయింది. ఈ హ్యాష్ ట్యాగ్ మీద దారుణమైన పోస్టులు పెట్టారు. . ఇది ప్రస్తుతం తమిళంలో నంబర్ వన్ హీరో అనదగ్గ విజయ్ అభిమానుల పనే అని భావి స్తున్నారు. కొన్నేళ్లుగా తమిళంలో విజయ్ హవా నడుస్తోంది. బాక్సాఫీస్ లెక్కల్లో రజినీని విజయ్ అధిగమిం చేశాడు.

## పోస్టర్లు, టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి

మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'సి 202'. గోవా బ్యూటీ షారోన్ రియా ఫెర్నాండెజ్ హీరోయిన్‌గా నటించారు. మైటీ ఓక్ పిక్చర్స్ బ్యానర్‌పై మనోహరి కేఏ ఈ సినిమాని నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకుండా.. కేవలం నటీనటుల హావభావాలతోనే అందరినీ ఆకట్టుకున్నారు. సి 202 చిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని 'ఎ' సర్టిఫికెట్‌ను పొందింది. ఇటీవలే పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తవ్వడంతో చిత్ర యూనిట్ రిలీజ్ డేట్ ప్రకటించారు. అక్టోబర్ 25న విడుదల చేస్తున్నట్లు ఓ పోస్టర్ వదిలారు. ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకుండా సీన్స్, సౌండ్ ఎఫెక్ట్స్ తోనే భయపెట్టిన ఈ సినిమా.. మరి థియేటర్‌లో ఏ రేంజ్‌లో భయపెడుతుందో చూడాలి. డిఫరెంట్ కాన్సెప్ట్ కథతో వస్తున్న ఈ సినిమాలో తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ, అర్చన ప్రధాన పాత్రల్లో నటించారు.

# ప్రియదర్శితో సమంత మూవీ..





స్టార్ బ్యూటీ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మయోసైటిస్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం మళ్లీ రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం సెలెక్టివ్ గా సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ వెళ్తోంది. తాజాగా ఆమె నటిస్తున్న "సిటాడెల్: హనీ బన్నీ" వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఇదిలా ఉండగా, ఆమె సెలెక్టివ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఆమె చివరి చిత్రం విజయ్ దేవరకొండతో తీసిన ఖుషి సినిమా. ఇది బాక్సాపీసు వద్ద యావరేజ్ గా నిలిచింది. తన సొంత ప్రొడక్షన్ హౌస్ ట్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై తనే లీడ్ క్యారెక్టర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. తాజాగా మరో సినిమాను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా నటించబోతుందట. అయితే, ఈ సినిమాలో ఆమె టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శితో రొమాన్స్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రియదర్శితో సమంత జోడీ కట్టనుందన్న వార్త ప్రస్తుతం అభిమానుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇక సమంత పలు చిన్న సినిమాలను తన సొంత బ్యానర్‌పై నిర్మించేందుకు సిద్ధమవుతోంది. మరి ప్రియదర్శి-సమంత కాంబినేషన్‌లో నిజంగానే సినిమా వస్తుందా లేదా అనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741